స్థాపితము 1926 రిజిష్టర్ నెం 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి 16 సంచిక 254 * హైద్రాబాదు 28—9—1963 శనివారం * 4 పేజీలు 7 నయాపైసలు

పంచదార వర్తకునిపై చర్య

సికింద్రాబాదు, సెప్టెం 27

సికింద్రాబాదు బజారు వీధిలో ఒక చిల్లర వర్తకుడు పంచదారను బ్లాక్ మార్కెట్టులో అమ్ముతుండగా పంచదార ప్రత్యేక రెవెన్యూ ఇన్‌స్పెక్టరు పట్టుకున్నారు. కిలోగ్రాం పంచదారధర రు. 1-18 న.పై నిర్ణయించి వుండగా ఈ వర్తకుడు రు. 1-50లకు అమ్ముతున్నాడు. ఈ వర్తకుని పం. దారులైన వెన్నను పట్టుకుని, పోలీసులకు అప్పగించారు.

నేపాలో జలగలు, పాముల బెడద

న్యూఢిల్లీ, సెప్టెం 27

నేపాల్ ప్రాంతంలో కొందరు అడవులకు నిప్పిస్తులే చాలు జీవితాలు ఆభరణమూలే! అలాఉంది పరిస్థితి. అంటే చైనా శత్రుమూకల డాడి ప్రమాదంవల్లకాదు; నేపాలో పేదల అడవుల ఎత్తుదిగువకు ఉండే జవాన్లకు జలగలు, పాములబెడద ఎక్కువైంది. వాటిని పారద్రోలడంతోనే సరిపోతున్నదట. ఈ మధ్య ఒక సైనికాధికారి పనిచేసి అలసి వచ్చి దోరుతెరచి నిద్రపోతుంటే ఒకజలగ అతనిగొంతులో ప్రవేశించింది. చివరకు డా॥ ఆతనికి ఉప్పునీరు పట్టించి ఆజలగను బైటికి లాగగలిగాడు. జలగలు, పాములు బూట్లలోను, పక్కల్లోను చేరడం పరిపాటి అయిందట!



నగరానికి వచ్చిన కేంద్ర రక్షణ మంత్రి శ్రీ వై. బి. చ్యవన్ ఇ. ఎం. ఇ. పాఠశాలను 26న సందర్శించినప్పటి చిత్రం

ప్రదేశ్ కాంగ్రెసు భిన్న వర్గాలతో శ్రీ చ్యవన్ మంతనాలు

ఢిల్లీ పెద్దలతో చర్చించగలననీ, పరిష్కారం సాధ్యమేననీ, కేంద్ర రక్షణమంత్రి ప్రకటన

హైద్రాబాద్, సెప్టెం 27

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసులోని భిన్న వర్గాలమధ్య విభేదాలను పరిష్కరించే ప్రయత్నంపై ఉభయవర్గాల వారితో చర్చలు జరిపినకేంద్ర రక్షణ మంత్రి శ్రీ వై. బి. చ్యవన్ అంగీకార యోగ్యమైన పరిష్కార మార్గం లభించగలదనే ఆశాభావాన్ని వెల్లడించారు. అయితే పరిష్కారం ఎలా జరుగుతుందన్న విషయం ఆయన తెలుపలేదు వెంటవెంటనే కాంగ్రెస్ అధ్యక్ష పదవికి ఇద్దరు నాయకులను అందజేసిన ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రంలో కాంగ్రెసువాదుల్లో విభేదాలుండరాదని ఆయన మందలించారు.

నేడాయన విలేఖరులతో ముచ్చటిస్తూ తాను ప్రధానముగా హైద్రాబాద్ వచ్చినది రక్షణ వ్యవస్థల పరిశీలకేననీ కాంగ్రెసు వాదులను కలువడానికి కొద్దికాలం మాత్రమే వినియోగించగలిగానని అన్నారు. రాష్ట్రకాంగ్రెసువ్యవహారాల పరిష్కారానికి తాను రాలేదనీ ఉభయవర్గాలనూ కలిసి వారు వారు చెప్పేది విని పరిష్కారమార్గము సూచించడానికి ప్రయత్నించడమే తన పని అని శ్రీ చ్యవన్ ప్రస్తావించారు.

ఉభయ వర్గాల వాదనలూ విన్నానని తానేమీ నిర్ణయించలేదనీ కూడా శ్రీ చ్యవన్ ప్రస్తావించారు. తాను హైద్రాబాద్‌లో ఉభయవర్గాలవారితో జరిపిన చర్చల దృష్ట్యా ఢిల్లీలో తిరిగి పెద్దలతో చర్చిస్తానని కూడా శ్రీ చ్యవన్ తెలిపారు.

ఉభయ వర్గాలూ పరిష్కారానికి తోడ్పాటునిచ్చే ధోరణిలో వ్యవహరించాయ అని ఒకరు ప్రశ్నించగాతనతో ఉభయ వర్గాలవారూ స్నేహ భావముతోనే చర్చించారని శ్రీ చ్యవన్ అన్నారు. ఇతర అనేక ప్రశ్నలకు ఆయన ఇతమిత్థంగా ఏమీ జవాబివ్వలేదు.

నేడు శ్రీ చ్యవన్ హకీంపేటలోని జెట్ శిక్షణ విభాగాన్ని, మహారాష్ట్ర సమాజాన్ని కూడా సందర్శించారు.

సన్మానసభలో ప్రసంగం

ఈసాయంత్రం తిలక్ మెమోరియల్ హాలులో జరిగిన సన్మానసభలో ప్రసంగిస్తూ రక్షణమంత్రి శ్రీ చ్యవన్ మన దేశరక్షణ కృషి అప్రమత్తస్థితి ఒక ఏడాదో రెండేళ్ళో ఉండేది కాదనీ, ఇది సర్వదా ఉండేదేననీ అన్నారు. మనప్రయాణం అనంతమైనది, అగ్ని పరీక్షలతో కూడినది. బాధ్యతల్ని విజయవంతముగా నిర్వహించగలమనీ చచ్చినా బ్రతికినా గౌరవనీయంగానే ఉండగలమని ఆశిస్తున్నాననీ శ్రీ చ్యవన్ అన్నారు.

నేటి సాయంత్రం ఆంధ్రప్రదేశ్ మహారాష్ట్రమండలివారు, మరాఠీ సాహిత్య పరిషత్తువారు ఆయనకు సన్మానం చేశారు. తొలిసారిగా హైద్రాబాద్, వచ్చిన రక్షణ మంత్రిని సందర్శించడానికి ప్రజలు సమావేశ మందిరంలో కిక్కిరిసిపోయారు. ప్రజలు శ్రీ చ్యవన్ ప్రసంగించాలనిని కుతూహలపడుతూ ఆయననే ప్రసంగించనివ్వండని నినాదాలు చేస్తున్నందున స్వాగతోపన్యాసం మధ్యలో తగ్గించివేయబడింది, మరిద్దరు వక్తల ఉపన్యాసాలు కూడా నిలిపివేయబడ్డాయి. శ్రీ చ్యవన్‌కు మహారాష్ట్ర మహిళలు హారతిఇచ్చి నుదుట కుంకుమనద్దినప్రదాయపూర్వకంగా స్వాగతమిచ్చారు. అనేక సంస్థలాయనకు పూలమాలలు సమర్పించారు.

ఈ సమావేశంలోనే శ్రీ చ్యవన్ ఆంధ్రప్రదేశ్ సమాచారశాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు అనువాదితం చేసిన మహారాష్ట్ర రచయిత హరిభావు ఆస్టేనవల గ్రంథాన్ని ఆవిష్కరించారు. కొన్నిమంచి తెలుగు గ్రంథాల్ని మహారాష్ట్రంలోనికి ఆయన అనువదిస్తే బాగుంటుందని శ్రీ చ్యవన్ సూచించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి నాయకత్వాన రాష్ట్రములో జరుగుతున్న కృషిని శ్రీ చ్యవన్ అభినందించారు. ఆంధ్రులకు, మహారాష్ట్రులకు సమాన గుణాలు అనేకం ఉన్నాయంటూ ఉభయులూ కృష్ణా-గోదావరీ నదుల జలాలనే తాగుతున్నారని ప్రస్తావించారు.

భగవత్సాన్నిధ్యంకోసం యువకుని ఆత్మహత్య

హైద్రాబాద్, సెప్టెం 27

నడుస్తూన్న రైలు క్రిందపడి తాతారావు అనుఒక యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు ఇతను మంచిర్యాల సిమెంట్ వర్క్స్ మాజీ ఉద్యోగితాతారావు ఒక కలకని ఈ ఆత్మహత్యకు పాల్పడ్డట్టు తెలుస్తున్నది.

27 ఏళ్ళవయస్సుగలఈతాతారావు సిమెంట్ వర్క్స్‌లో దైవరుగామూడు సంవత్సరాలపాటు పనిచేశాడు. ఉద్యోగంనుండి తొలగింపబడ్డాక, ఒక సంవత్సరంపాటు నిరుద్యోగిగా జీవించాడు. పనిపాటా లేకుండా గడిపిన ఆ సంవత్సరకాలంలో ఈ యువకుడికి మతసంబంధమైన దృక్పథం ఏర్పడింది.

"తన సమక్షంలోనికి రావలసిందిగా భగవానుడు పిలిచినట్టు" తాతారావు ఒకరోజు స్వప్నంగాంచాడు. ఈస్వప్నం అహర్నిశలు తాతారావును వెంటాడింది. తాతారావుకు భార్య, రెండేళ్ళ కుమారుడు కూడా ఉన్నారు.

"భగవానుని పిలుపును" పురస్కరించుకుని అతని సాన్నిధ్యంలోకి చేరడానికి తాతారావు నిర్ణయించుకున్నాడు. సెప్టెంబరు 24 నాడు రామమందిరానికివెళ్ళి ప్రార్థనలుచేసి, "ప్రసాదం" పుచ్చుకొని, ఎనిమిదచాలు దక్షిణ కూడా సమర్పించాడు. అక్కడి నుండి తాతారావు రైల్వేలైనుకువెళ్ళి పట్టాలపై పడుకున్నాడు. ఆదేసమయంలో వస్తూఉండిన జనతా ఎక్స్‌ప్రెస్ అతని మీదుగా వెళ్ళింది. పోలీసులు పరీక్ష చేసిన అనంతరం అంత్యక్రియలకై మృతకళేబరాన్ని అతని కుటుంబానికి అందజేశారు.

ఆఫ్గనిస్తాన్ పర్యటనకు ప్రొ॥ కబీర్ ప్రయాణం

న్యూఢిల్లీ, సెప్టెం 27

కేంద్ర ప్రభుత్వ శాస్త్రీయ పరిశోధన సాంస్కృతిక వ్యవహారాల మంత్రి ప్రొ॥ హుమాయూన్ కబీరు 7 దినాల ఆఫ్గనిస్తాన్ పర్యటనపై బైలుదేరి రేపు కాబూల్ వెళ్ళనున్నారు.

ఈ పర్యటన సందర్భంగా ఒక సాంస్కృతిక ఒప్పందంపై సంతకాలు జరుగ గలవనుకుంటున్నారు.

ఇప్పటికి భారతదేశం 16 దేశాలతో సాంస్కృతిక ఒప్పందాలు కుదుర్చుకుంది.

ప్రొ॥ కబీరు అక్టోబరున తిరిగి వస్తారు.

టెలిఫోనుల శాఖ డిస్ట్రిక్టు మేనేజరు కార్యాలయం మార్పు

హైద్రాబాదు, సెప్టెం 27

హైద్రాబాదు నగరంలోని టెలిఫోనుల శాఖ డిస్ట్రిక్టు మేనేజరు కార్యాలయం సుల్తాన్ బజారులోని కందస్వామి సందులోని నెం-4-74 నెంబరు గలభవనానికి మారుస్తున్నారు. ఆకారణంగా ఆ కార్యాలయం సెప్టెంబరు 30వ తేదీ నుంచి అక్టోబరు 5వ తేదీ వరకూ మూసి వుంటుంది. టెలిఫోనుల అకౌంట్సు శాఖ కూడ ఆ కొత్త భవనంలోకి మారుస్తున్నారు. ఈ కార్యాలయం టెలిఫోను నెంబర్లు, డిస్ట్రిక్టుఆఫీసు, అందరు ఆఫీసర్లు. సెక్షన్లకూ-41691 అన్నివిషయాలకు సంబంధించినసమాచారం కొరకు-41395.

సోవియట్ యూనియన్ నుండి రు. 9 కోట్ల నూనె యంత్ర సామగ్రి

న్యూఢిల్లీ, సెప్టెం 27

సోవియట్ యూనియన్ టెక్నోఎక్స్‌పోర్టుసంస్థ మరియు భారత నూనె, ఖనిజ వాయువు కమిషన్ నేడు చేసుకున్న ఒప్పందాన్ని అనుసరించి రు. 9 కోట్ల విలువగల నూనెపరిశ్రమకు సంబంధించిన యంత్ర సామగ్రిసరఫరా చేయబడుతుంది.

కోయలి శాఖాగారాలలో నూనె కర్మాగారాల స్థాపనకు సోవియట్ యూనియన్ తోడ్పడుతున్నది. భారతీయులకు నూనె మరియు ఖనిజవాయువును కనుగొనడం మరియు వెలికితీయడములో సహాయపడుతున్నది.

ఇప్పటివరకు సోవియట్ సహకారముతో త్రవ్వబడిన 140 బావులలో [illegible] బావులను నూనె లభిస్తున్నది.

బుద్ధుని వైగాంధీజయంతి సందర్భంగా రిబేటు

హైద్రాబాద్, సెప్టెం 27

1963-64సం. వత్సరములలో గాంధీజయంతి సందర్భముగా ప్రతి సంవత్సరము ఖాదీ వస్త్రములు నగదు అమ్మకములపై మామూలుగా ఇవ్వబడు 1 రూపాయికి 0-20 న. పై. కాక అదనముగా 1 రూపాయకు 0-05 న. పై. ప్రత్యేక రిబేటు ఇవ్వబడును. ఈ ప్రత్యేక రిబేటు ఇచ్చు కాలము 30 రోజులు మాత్రమే. ఈ సంవత్సరంలో వచ్చు ముఖ్యమైన పండుగ దినములకు దసరా, దీపావళి, సంక్రాంతి, ఉగాది మరియు శ్రీరామనవమి సందర్భమున నూతన వస్త్రములు ధరించు వారికి అనువగునట్లు ఈప్రత్యేక రిబేటు కాలమైన 30రోజులును ఈక్రింది విధముగా విభజించి వస్త్రములు కొనుగోలు చేయు వారికి సదవకాశము కల్పించుటకు ఖాదీ గ్రామోద్యోగబోర్డు నిశ్చయించడమైనది.

మొదటి దశ: ఆంధ్రప్రదేశ్ ఖాదీ గ్రామోద్యోగబోర్డు వారికి చెందిన అన్ని శాఖాధికారులలో మొదటి దశగా అక్టోబరు 2 గాంధీజయంతినుండి అక్టోబరు 10వ తేదీవరకు అనగా 10రోజులు ఆంధ్రప్రదేశ్ యావత్తు ఈ ప్రత్యేక రిబేటు వర్తించును. రెండవ దశ: రెండవ దశగా 1964 జనవరి 1వ తేదీ నుండి 10వ తేదీ వరకు హైద్రాబాదు, సికింద్రాబాదు జంటనగరాలలో మినహా ఆంధ్రప్రదేశ్ ఇతర ప్రాంతములలోఈ ప్రత్యేక రిబేటుఇవ్వబడును. హైద్రాబాదు-సికింద్రాబాదు జంటనగరాలలో మాత్రము దసరా పండుగ సందర్భమున 17 అక్టోబరు నుండి 23 అక్టోబరు వరకు ప్రత్యేక రిబేటు అమలులో ఉండును. మూడవ దశ రాబోవు నూతన సంవత్సరాది పండగనుండి శ్రీరామనవమి వరకు 10 రోజులు అనగా ఏప్రిల్ 15 నుండి ఏప్రిల్ 24వరకు హైద్రాబాదు-సికింద్రాబాదు జంటనగరాలలో మినహా ఇతర ప్రాంతములలో సెప్టెంబరు రిబేటు అమలులో ఉండగలదు.

ఆసియా దేశాల రేడియో ప్రసారసంస్థల వ్యవహారాల మహాసభ

న్యూఢిల్లీ, సెప్టెం 27

[illegible] 30వ తేదీనుంచి 1963 అక్టోబరు [illegible] తేదీ వరకు సియోల్ (దక్షిణ కొరియాలో) జరగబోయే ఆసియా దేశాల రేడియో ప్రసార సంస్థల వ్యవహారాల అయిదవ సమావేశానికి ఆకాశవాణి డైరెక్టరు జనరల్ శ్రీ బి. పి. భట్, ఆకాశవాణి చీఫ్ ఇంజనీరు శ్రీ ఎమ్ ఎన్. శాస్త్రి భారతదేశం తరఫున ప్రతినిధులుగా హాజరవుతారు. రేడియో, టెలివిజన్ ప్రసారాభివృద్ధి రంగంలో ఆసియా దేశాలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను గురించి ఈ సమావేశంలో చరిస్తారు. ఆసియాదేశాల ప్రసార సంస్థల సంఘం ఒకటి ఏర్పాటు చేసే విషయము కూడా ఈ సమావేశంలో చర్చకు వస్తుంది. ఇటువంటిసంఘాలు ఇప్పటికే అమెరికాలోనూ, ఐరోపాలోనూ ఏర్పాటైనాయి. ఈ ప్రతిపాదన కార్యరూపం దాలిస్తే ఆసియాలో రేడియో ప్రసారాభివృద్ధి రంగంలో గొప్ప ఘన కార్యం సాధించినట్లే కాగలదు.

యునైటెడ్ నేషన్సులో సభ్యత్వంగల అన్ని ఆసియా దేశాలనుంచీ, మధ్య ప్రాచ్య దేశాలనుంచీ ప్రతినిధులు ఈ సమావేశానికి పాల్గొంటారు.

శ్రీ బి. పి భట్, శ్రీఎమ్. ఎన్. శాస్త్రి రేపు ఉదయం విమానంలో బయలుదేరి వెళుతారు.

కాశ్మీర్ భూకంప బాధితులకు రు. 40 లక్షలు

ఇవ్వబడుతాయని కాశ్మీర్ ప్రధాని బక్షీ గులామ్ మహ్మద్ ప్రకటన

శ్రీనగరు, సెప్టెం 27

బద్గామ్ తహసిల్‌లో ఇటీవలి భూకంపం వల్ల నష్టపడిన ఇండ్లపునరు నిర్మాణానికి కాశ్మీరు ప్రభుత్వం రు 40 లక్షలు ఖర్చుచేయగలదని జమ్మూ కాశ్మీరు ప్రధాని బక్షీ గులామ్ మహ్మద్ ప్రకటించారు. ఈ మొత్తములో 20 లక్షలు నగదు భూకంప బాధితులకు ఇవ్వబడుతుంది. ప్రభుత్వం వీరికి మూడు లక్షల క్యూలికు అడుగుల కలపను కూడా సరఫరా చేస్తుంది.

ఈ భూకంపంలో మరణించిన వారి ఒక్కొక్క కుటుంబానికి రు. వెయ్యి చొప్పున ఇవ్వబడుతు దని గత సంవత్సరం ఇచ్చిన తక్షణ మరియు సహకార సహాయ అప్పులు అవసరమైతే అవ్వబడుతాయని తెలిపారు వీరు.

నేపుల్స్‌లో అంతర్జాతీయ పత్రికారచయితల సహకార సంఘ సమావేశం

నేపుల్స్, సెప్టెం 27

అంతర్జాతీయ పత్రికా రచయితల సహకార సంఘపు ఔపచారిక సమావేశం నేపుల్స్‌లో జరిగింది. పత్రికా రచయితల తృతీయ అంతర్జాతీయ దుపాహభ ప్రతినిధులు, ఇటలీ, అనేక ప్రపంచ దేశాల పత్రికలకు చెందిన విలేఖరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

నేపుల్స్ పురపాలక సంఘాధ్యక్షుడు ఈ సమావేశాన్ని ప్రారంభించారు. ఇటలీ జాతీయ పత్రికారచయితల సంఘ సమాఖ్య సలహా సమితి అధ్యక్షుడు అద్రియనోఫల్వో, ఇటలీ పత్రికా రచయితల పక్షాన ప్రతినిధులకు స్వాగత మిచ్చారు.

వివిధ దేశాల పత్రికా రచయితలు ఈ సమావేశంలో ఉపన్యసించారు.

సోవియట్ పత్రికా రచయితల పక్షాన ఇజ్వెస్తియా ప్రధాన సంపాదకుడు ఎ. ఐ. అడ్జుబే మాట్లాడుతూ, శాంతి, శాంతియుత సహజీవన ప్రాముఖ్యాన్ని నొక్కి చెప్పారు.

భారత దేశపు పత్రికా రచయితల సమాఖ్య ప్రధాన కార్యదర్శి, భారతీయ ప్రతినిధి వర్గ నాయకుడు శ్రీ కేదార్ ఘోష్ తమ ప్రసంగములో ఇట్లా వక్కాణించారు: "పత్రికా రచయితల మధ్య అంతర్జాతీయ సహకార భావాన్ని పెంపొందింపకొనుటకు ఎంతో అవసరం. విభిన్న భావాలు దృక్పథాలకు చెందిన వారైనప్పటికీ అవగాహన కలసికట్టుగా పనిచెయ్యటము ఎంతో అవసరం. జాతులమధ్య స్నేహ సంబంధాల పెంపునకు మనము కృషి చెయ్యాలి. ఈ లక్ష్యసాధనకు తోడ్పడటానికి మా ప్రతినిధి వర్గము అన్ని విధాలా కృషి చేస్తుంది."

మందాట గజానన మండలి ఎన్నికలు

(గోలకొండ పత్రిక విలేఖరి)

నుంగెన, సెప్టెంబర్ 26

మందాట గజాననమండలి, నుంగెన యొక్క సర్వ సభ్య సమావేశం జరిగి, రాబోవు సంవత్సరానికి ఈ క్రింది విధంగా ఎన్నికలు జరిగాయి.

అధ్యక్షులు: శ్రీరాంభట్ల నర్సయ్య
కార్యదర్శి: మార్వాడి కిష్టయ్య,
కోశాధికారి: ఇల్లెందుల ముత్తయ్య
సహాయకార్యదర్శి: పి. నారాయణ

కార్యవర్గ సభ్యులు: శ్రీయుతులు ఒజ్జులబాపు, సువర్ణ విశ్వనాథం, మార్వాడి బుచ్చిరాజు, పల్లి విశ్వనాథం మరియు ఘట్టు గోవిందం.

ఈసందర్భాన శ్రీపెశల్ రావు వడూత్కరు ఈ గజానన మండలికి రూ 100 విరాళమిచ్చారు. వీరికి ఈ సంస్థయొక్క శాశ్వత సభ్యత్వమీయబడిందని తెలియచున్నది.

క్షామప్రాంతాల్లో సహాయానికి 2.70 లక్షలు

న్యూఢిల్లీ, సెప్టెం 27

క్షామ బాధితుల సహాయక నిధి మేనేజిమెంట్ బోర్డు వార్షిక సమావేశం నిన్న జరిగింది. 1963 జులైలో ప్రారంభమైన వ్యవసాయ సంవత్సరానికి క్షామ ప్రాంతాలకు కేటాయించే నిమిత్తం 2,70,000 రూపాయలు అధ్యక్షునికి అందజేయడం జరిగింది. ప్రకృతి వైపరీత్యాలవల్ల నష్ట కలిగినప్పుడు, పంటలు పోయినప్పుడు, ధన రూపంలోనూ, యితర రూపంలోనూ ఈసంస్థ బాధితులకు సహాయంచేస్తుంది.

ఈ నిధి అధ్యక్షులూ, కేంద్రఆహార వ్యవసాయ మంత్రి అయిన సర్దార్ స్వర్ణసింగ్ నిన్న ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. 1963 జూన్ 30తో అంతమైన 18 నెలలో ఈ నిధి ఆంధ్రప్రదేశ్, అస్సాం, బిహార్ మహారాష్ట్ర, పంజాబ్ రాష్ట్రాలకు మొత్తంఒక లక్షరూపాయలు గ్రాంటుగాయిచ్చింది.

ఆగస్టు ఆఖరువరకూ 493కోట్ల విలువచేసే ఎగుమతులు

న్యూఢిల్లీ, సెప్టెం 27

భారత దేశం 1963 ఆగస్టునెలలో 66 కోట్ల రూపాయల విలువగలసరుకులను ఎగుమతిచేసింది. 1962 ఆగస్టులో 61కోట్ల రూపాయల సరుకులను ఎగుమతి చేసింది.

1963 జనవరినుంచి ఆగస్టు వరకూ మొత్తం 493 కోట్ల రూపాయల విలువగల సరుకులను భారత దేశం ఎగుమతి చేసింది. 1962 లోని మొదటి 8 నెలలలో 432 కోట్ల రూపాయల విలువగల సరుకులను ఎగుమతి చేసింది.

వన మహోత్సవ నిర్వహణ బహుమతులు

1960 లో విజేతల పేర్లు ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 27

వనమహోత్సవాన్ని ప్రశంసనీయముగా నిర్వహించినందుకుగాను ఇచ్చేందుకు యింతవరకు ఉన్న నాలుగు బహుమతులు కాక మరొక దాన్ని, అంటే, జనవ బహుమతిని యేర్పాటు చేయటానికి భారత ప్రభుత్వం నిశ్చయించింది. ఈ బహుమతి ఈ యేటి నుంచి అమల్లోకి వస్తుంది దేశంలో వనమహోత్సవాన్ని జరిపిన సమాజాభివృద్ధి బ్లాకులలో ఉత్తమమైన దానికి ఈ బహుమతిని యిస్తారు. ఈ బహుమతి కింద అభివృద్ధిపరచిన వ్యవసాయ పరికరాలను బహూకరిస్తారు.

మిగతా నాలుగు బహుమతులను 1951 లో యేర్పాటుచేశారు. ఉత్తమమైనది జిల్లాగా ఎన్నికైనదానికి రాజేంద్ర షీల్డు ఉత్తమమైనదిగా నిర్ణయించబడిన గ్రామానికి జవహర్ షీల్డు ఉత్తమ సంస్థకు సర్దార్ పటేల్ షీల్డు; ఉత్తమవిశ్వవిద్యాలయానికిమున్షీ షీల్డు యివేను ఈ నాలుగు బహుమతులు.

1960 లోని వనమహోత్సవాలలో బహుమతి విజేతల పేరును గూడా ప్రభుత్వం ప్రకటించింది.

పశ్చిమ బెంగాల్ లోని మిడ్నపూర్ జిల్లాకు రాజేంద్ర షీల్డు, పయం అంసంలిభరి తాలూకా, కన్ననూర్ జిల్లా కేరళకు జవహర్ షీల్డు, పశ్చిమ బెంగాల్ లో మిడ్నపూర్ జిల్లాలోని దక్షిణ్ పారిసీతం జోటిఫూర్ అఫ్ ఫెజూరి సంస్థకు సర్దార్ పటేల్ షీల్డు, మద్రాసు విశ్వవిద్యాలయానికి మున్షీ షీల్డు లభించాయి.

రష్యాకు పారిపోతున్న ప్రజలపై చైనా కాల్పులు

మాస్కో, సెప్టెం 27

రష్యా భూభాగంలోకి పారిపోతున్న ప్రజలపై చైనా సరిహద్దు రక్షణ సైనికులు కాల్పులు సాగించినట్లు సోవియట్ మధ్య ఆసియా వార్తా పత్రిక కజకస్తాన్ స్కాయా ప్రావదా నిన్న వ్రాసింది. చైనావారు రష్యా సరిహద్దుల్లో కాల్పులకు పూనుకున్నట్లు రష్యా వెల్లడించడం ఇదే తొలిసారి.

చైనాలో మైనార్టీ వర్గాలకుచెందిన వారగు ముస్లిం కుటుంబాలు అనేకం కిందటేడే రష్యాలోకి ప్రవేశించాయట. వీరికి తిండిసరిగాలేక డొక్కలెండుకుపోయాయనీ, వర్ణింపనలవికాని నటువంటి చింకిపాతలు కట్టుకొనిఉన్నారనీ చైనా సైనికులు వెనుకనుండి కాల్పులు సాగిస్తున్నా వారు లెక్కించకుండా పారిపోయివచ్చారనీఆ పత్రికా విలేఖరి వ్రాశాడు.

గురజాడకు గవర్నర్ జోహార్లు

యూనివిటీ ప్రత్యేక సంచిక ఆవిష్కరణ

హైద్రాబాద్, సెప్టెం 27

24 వ తేదీ సాయంత్రము వై. యమ్. సి. ఏ. హాలులో ఆంధ్ర విశ్వసాహితి ప్రచురించిన యూనివిటీ గురజాడ ప్రత్యేకను సంచికను రాష్ట్ర గవర్నరు. శ్రీ ఎస్, ఎం. శ్రీనాగేశ్ ఆవిష్కరించారు. శ్రీనగేశ్ మాట్లాడుతూ గురజాడ ప్రతిభావంతమైన రచనలు చేశారని ముఖ్యముగా ఆయన నాటకము కన్యాశుల్కము ఉత్తమ రచనయనీ అన్నారు. ఆంధ్ర విశ్వసాహితి అనువాదాల ద్వారా చేస్తున్నకృషినిఆయన ప్రశంసించారు.

విద్యామంత్రి శ్రీ పి. వి జి. రాజు, సభకు అధ్యక్షత వహిస్తూ ఆనంద గజపతి కాలమునాటి వ్యవహార విశేషాలు వివరించారు. ఆ రోజులలో గురజాడవంటి అభ్యుదయ రచయితలు ప్రోత్సహించబడ్డారని రచయితలు పూర్తి స్వాతంత్ర్యము అవకాశ మున్నప్పుడే జాగుపడుతారనీ ఆయన అన్నారు. విజయనగర సంస్థానములో ఉన్న అనేక మునపటి కాగితాలు గురజాడ గురించి ఇంకా ఎక్కువ తెలిసికోటానికి అవకాశము కలిగిస్తాయని అన్నారు.

శ్రీ అబ్బూరి రామకృష్ణారావు ప్రసంగిస్తూ గురజాడ రచనల విశేషాలు వివరించారు.

దక్షిణాఫ్రికా ప్రభుత్వ ఆహ్వానాలు

వివిధదేశాలు నిరాకరిస్తున్న స్థితి

ఆస్లో, సెప్టెం 21

దక్షిణాఫ్రికాలో ఎవరినైనా కలిసి ఎక్కడికైనాపోయి వర్ణ వివక్షత ఎలా అమలుజరుగుతున్నదీ స్వయంగా పరిశీలించుకోవచ్చునని దక్షిణాఫ్రికా ప్రభుత్వం తమ విదేశాగ మంత్రులకు పంపిన ఆహ్వానాల్ని నార్వే, స్వీడన్, డెన్మార్కు, దేశాలు నిరాకరించాయి. ఫిన్లాండ్, ఐస్‌లాండ్ దేశాలు ఇంకా జవాబులే ఇవ్వలేదు.

తాంజూరు జిల్లాలో కలరావల్ల 350 మంది మృతి

తాంజూర్, సెప్టెంబరు 27

తాంజూర్ జిల్లాలో గత జులై నుండి కలరా వ్యాధివల్ల 350 మంది మరణించారు.

ఈ కలరా వ్యాధి గ్రామీణ ప్రాంతాలందు అధికముగా ఉన్నది. దాదాపు 700 మందికి తాకింది. జిల్లా అధికారులు ప్రజలందరికి కలరా వ్యతిరేక టీకాలు తీస్తున్నారు.

సోవియట్ పత్రికా రచయితల ఇజ్వెస్తియా ప్రధాన సంపాదకుడు

ఎ. ఐ. అడ్జుబే

ఆగస్టులో విదేశీ మారక ద్రవ్య నిబంధన ఉల్లంఘన నేరాలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 27

విదేశీ మారక ద్రవ్య నిబంధనలను ఉల్లంఘించిన 4 కేసులు ఈసంవత్సరం ఆగస్టు నెలలో సంభవించాయి. వీటిని విచారించి 45 వేల రూపాయల జరిమానా విధించబడింది. రు.2 08 విలువగల విదేశీ ద్రవ్యం ప్రభుత్వానికి సంక్రమించింది.

కైరాన్ భవిష్యత్తుపై ఢిల్లీ నిర్ణయం?

చండీఘర్, సెప్టెంబరు 27

పంజాబ్ ముఖ్యమంత్రి ప్రతాప్ సింగ్ కైరాన్ ప్రధాని నెహ్రూతో మొన్న జరిపిన సంప్రదింపులనుబట్టి చూచిన పంజాబ్ ముఖ్యమంత్రి భవిష్యత్తుపై ఇప్పట్లో కాంగ్రెసు అధిష్ఠాన వర్గం ఎట్టి నిర్ణయాన్ని తీసుకోలేదని తలచబడుతున్నది

పంజాబ్ ముఖ్యమంత్రి తమ నాయకత్వానికి ఇప్పట్లో ఎదురు లేదనే భావిస్తున్నారు.

తాంజూరు జిల్లాలో కలరావల్ల 350 మంది మృతి

తాంజూర్, సెప్టెంబరు 27

తాంజూర్ జిల్లాలో గత జులై నుండి కలరా వ్యాధివల్ల 350 మంది మరణించారు.

ఈ కలరా వ్యాధి గ్రామీణ ప్రాంతాలందు అధికముగా ఉన్నది. దాదాపు 700 మందికి తాకింది. జిల్లా అధికారులు ప్రజలందరికి కలరా వ్యతిరేక టీకాలు తీస్తున్నారు.

దసరా పండుగకు క్రొత్త సరుకులు
నీలకంఠం నర్సిములు
బట్టల దుకాణం
ESTD. 1914
సుల్తాన్ బజారు, హైద్రాబాద్. ఆ.ప్ర. ఫోన్: 4907

విజయవాడ మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో వాకౌట్

విజయవాడ, సెప్టెం 27

మున్సిపల్ కౌన్సిల్ సమావేశములో కాంగ్రెస్ సభ్యుడు కె. హనుమయ్య ప్రతిపాదించిన ఒక తీర్మానం కాంగ్రెస్ అధికార పార్టీ ఆమోదించని కారణముగా ముగ్గురు కౌన్సిలర్లు సమావేశం నుంచి వాకౌట్ చేశారు.

కాంగ్రెస్ పార్టీ సభ్యులు ఇలా సమావేశం నుంచి వాకౌట్ చేసిన తర్వాత అధికార తీర్మానం ఓటింగ్ లేకుండానే నెగ్గింది.

శ్రీ హనుమయ్య, కొత్త మున్సిపల్ ఆఫీసు దాపునగల స్థలంలో బాలికల ఉన్నత పాఠశాలగాని, పార్కునిగాని నిర్మించుమని కోరారు. దానిని అధికార పార్టీ వారు కమిటీకి నివేదించమన్నారు.

శ్రీ పొన్నం వీర రాఘవయ్య [సమితి] ఈ స్థలాన్ని ముందు ప్రభుత్వం వద్ద నుంచి స్వాధీనం చేసుకోవడం అవసరం అన్నారు.

తర్వాత జీవిత భీమా కార్పొరేషన్ మున్సిపాల్టికి రు. 50 లక్షలు ఋణం ఇచ్చేటట్లు ప్రభుత్వం హామీపుండాలని కోరుతూ కౌన్సిల్ తీర్మానించింది.

....— [స్వ. వి.]

భారత నౌకాదళం నిర్వహణ సామర్థ్యం

పెంచేందుకు కృషి

న్యూఢిల్లీ, సెప్టెం 27

భారత నౌకాదళం తమనిర్వహణ సామర్థ్యం పెంపొందించుకొనేందుకు, తమ అంగబలాన్ని అత్యంత ప్రయోజనకరముగా వినియోగించుకొనేందుకూ గాను శాస్త్రీయ పద్ధతులలో పని పరిశీలన ప్రారంభించిందని తెలియవచ్చింది.

నౌకాదళసిబ్బంది అధిపతి వైస్ అడ్మిరల్ బి. ఎస్. సోమన్ ఈ విషయమై ఎంతో ఆసక్తి కనబరుస్తూ శ్రద్ధ వహిస్తున్నారు. నౌకాదళసిబ్బంది ఉప అధిపతి రేర్ అడ్మిరల్ ఎస్. ఎమ్. నందా ఈ కార్యక్రమం అమలువిషయములో స్వయంగా అజమాయిషీ వహిస్తున్నారు.

బొంబాయిలోని నౌకాదళము స్థాలూకూ రేవు వ్యవహారాలస్థలో సుమారు 11,000 మంది కార్మికులు పనిచేస్తున్నారు. సొమ్ము వసూళ్ళు, పంపిణీ, లెక్కవ్రాయడంవంటి విషయాలలో కార్యవిధానం సులభతరం చేసే నిమిత్తం ఈ సంస్థలో పని పరిశీలన కార్యక్రమం ప్రారంభించారు.

ఈ పరిశీలన ఫలితంగా ప్రతి సంవత్సరము పదివేలమైళ్ళదూరం మేరకు రవాణా సౌకర్యాలు వినియోగించకుండా పోతుందనీ, కార్మికులకు రావలసిన బకాయిలు శీఘ్రంగా అందగలవనీ కార్యవిధానం సులభతరం కావడంవేత షరాబులు తమ విధులను శీఘ్రంగా నిర్వహించడానికి అవకాశం కలుగుతుందనీ ఆశిస్తున్నారు

27 వ వారం!

బసంత్

రాజరాజేశ్వరి వరంగల్

ప్రతిరోజు 2-00, 6-00, 9-45

శ్రీలక్ష్మి శివజ్యోతి ఫిల్మ్స్ వారి:

లవకుశ

(గేవాకలర్)

4 వ సంయుక్త వారం

రావల్ ఫిల్మ్స్:

DIL HI TO HAI

* రాజ్‌కపూర్, నూతన్, ప్రాణ్, నజీర్‌హుసేన్, సబితా ఛటర్జీ, లీలా చిట్నీస్, బాబులు, పద్మినీ ప్రియదర్శిని, ఆగ.

దర్శకత్వం:

పి. ఎల్. సంతోషి, సి. ఎల్. రావల్

సంగీతం: రోషన్. పాటలు: సాహిర్.

జమ్‌ఖుద్ నటరాజ్

హైదరాబాద్ సికింద్రాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30.

-శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల.

శోభకృత్ సం॥ అధిక ఆశ్వయుజ శు. దశమి రా 8-21 ఉపా సా 5-45 రా వ 9-47 మొ: 11-24 వరకు (శాలివాహన శకము: 6-7-1885) 28-9-1963 శని వారము

" అగ్ని వెచ్చనొ చల్లనో యనిమనమునఁ గరము సందియ మందుటగాదె నిన్ను నధిప ముక్తుండవో కావొ యని తలంచుటది మదీయ బాలిశ భావమని తలంపు."

—భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

28 సెప్టెంబరు 1963

శని వారము

కళాక్షేత్రం

—(o)—

మదరాసులోని కళాక్షేత్రాన్ని గురించి తెలియని కళాభిమానులు మన దేశములో లేరని చెప్పవచ్చును. ఇరవైయేడు సంవత్సరాల నుండి మదరాసు నందలి అడయారులోని కళాక్షేత్రము శ్రీమతి రుక్మిణీదేవి అరండేల్ ఆధ్వర్యమున సంగీత, నాట్యాల అభివృద్ధికొరకు, పునర్వికాసము కొరకు నిరంతరమైన సేవను కావించుచున్నది. అడయారులోనిదివ్యజ్ఞానసమాజ ఆవరణనుండి రెండురోజులక్రింద కళాక్షేత్రము తన సొంత భవనాల లోనికి తరలించబడినది. రెండు సంవత్సరాల క్రిందట కళాక్షేత్రము నూతన భవనాలకు భారతరాష్ట్రపతి శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణ శంకుస్థాపన జరిపినారు; తిరిగి రెండు సంవత్సరాల తరువాత సెప్టెంబర్ 26వ తేదీన కళాక్షేత్రము నూతన భవనాలకు శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణ గారు ప్రారంభోత్సవము జరిపినారు. కళాక్షేత్రము పరిత్రిలో యీ నూతన భవనప్రవేశము ఒకచరిత్రాత్మక సంఘటన వంటిదని చెప్పవచ్చును; యిరవైయేడు సంవత్సరాల క్రిందట 1936 లో శ్రీమతి రుక్మిణీదేవి చాల చిన్న యెత్తున, యెటువంటి అట్టహాసము లేకుండా కళాక్షేత్రాన్ని ప్రారంభించినారు; అప్పుడు కళాక్షేత్రానికి ఉన్న సంపద ఒక చిన్న గుడిసె మాత్రమే. మొట్టమొదట కళాక్షేత్రములో విద్యార్థులు ఒక్కరికంటె యెక్కువ లేరు. ఇరవైయేడు సంవత్సరాల కృషి తరువాత యీరోజు కళాక్షేత్రానికి చక్కని సొంతభవనాలులభ్యము కావడము కళాభిమాను లందరికిని ముదావహమైన విషయము. కళాక్షేత్రముతో మొదటి నుండియు సంబంధములున్న శ్రీ రాధాకృష్ణగారు నూతన భవనాలకు శంకుస్థాపన చేయడము, ప్రారంభోత్సవము జరుపడము మరింత సంతోషకరమైన సంగతి.

గడచిన యిరవైయేడు సంవత్సరాలలో కళాక్షేత్రము గణనీయమైన అభివృద్ధిని సాధించినది; ఎనిమిది, యిరవై సంవత్సరాల మధ్యవయస్కులైన ఇరవై మంది విద్యార్థులు, అరవైఐదు గురు విద్యార్థినులు ప్రస్తుతము కళాక్షేత్రములోని వివిధ విభాగాలయందు శిక్షణను పొందుతున్నారు. శిక్షణ పొందుతున్న విద్యార్థి, విద్యార్థినులలో అమెరికా, అర్జెంటీనా, బలి, టిబెట్‌ల నుండి వచ్చిన వారు గూడ ఉన్నారు. ఇంతకుముందు రష్యా తదితర దేశాల నుండి వచ్చిన "బాలే రినాలు" గూడ కళాక్షేత్రములో భారతీయ నాట్యసాంప్రదాయాలను అభ్యసించినారు. యామినీ కృష్ణమూర్తి, మృణాళినీ సారభాయి వంటి ప్రపంచ ప్రసిద్ధ నర్తకీమణులు కళాక్షేత్రములో శ్రీమతి రుక్మిణీదేవివద్ద శిక్షణను పొందినారు. ముప్పది సంవత్సరాల క్రిందట భారతీయ నాట్యాలను అభ్యసించదలచిన వారికి తగిన అవకాశములులేకుండెను; శిక్షణ నిచ్చుటకు ఒక "గురువు" దొరుకుటే ఘనకార్యముగానుండెను. ఈ గడ్డు పరిస్థితిని దూరము చేయుటలో శ్రీమతి రుక్మిణీదేవి కృతకృత్యురాలయినది.

భరత నాట్యము, కథాకలి, జానపద నృత్యాలు తదితరమైన నృత్యరీతులలో శిక్షణనిచ్చుటకు ఐదు సంవత్సరాల డిప్లొమా కోర్సు, సంగీతములో శిక్షణ కొరకు ఆరుసంవత్సరాల కోర్సు కళాక్షేత్రములో ప్రారంభించబడినవి. వీటితోపాటు సంస్కృతము, వేదాంతము, హిందూ శాస్త్రాలలోను శిక్షణ యివ్వబడుచున్నది. దుస్తులు, ఆహార్యము మొదలగు విషయాలలో చాల మంది వలె కళాక్షేత్రమువారు పాశ్చాత్య వ్యామోహములో పడిపోవడము లేదు; యిందుకొరకు మౌలికమైన భారతీయ సాంప్రదాయాలను తెలుసుకొనడానికి వారు భారతీయ దేవాలయ శిల్పాలను పరిశీలించుచున్నారు. సంగీత, నృత్యాలయందు సంపూర్ణమైన భారతీయతను నిలుపడానికి కళాక్షేత్రమువారు జరుపుచున్న కృషిని శ్లాఘించకతప్పదు. నృత్యము కేవలము దేవదాసీలకు సంబంధించినదని, మర్యాదగల వారికి తగినదికాదని మూఢనమ్మకాలు వ్యాపించియున్న కాలమున శ్రీమతి రుక్మిణీదేవి భరతనాట్యము ఉద్ధరణకు కంకణము ధరించినది; భారతీయ నృత్యానికి గౌరవ మర్యాదలను కలిగించడము ఆమె ఆశయము. శ్రీమతి రుక్మిణీదేవి ఆశయము నూటికి నూరుపాళ్ళు సఫలమైనదని చెప్పవచ్చును కళాక్షేత్రము వంటి సంస్థలకు ప్రభుత్వము మరింత ప్రోత్సాహము నీయగలదని ఆశించుచున్నాము.

అక్టోబరు 2 న వేట్ లిఫ్టింగ్ పోటీలు

హైదరాబాదు, సెప్టెం 27

వేట్ లిఫ్టింగు పోటీలు (బరువు ఎత్తుట) అక్టోబరు రెండవతేదీ సాయంత్రము 6-30 గంటలకు విక్టోరియా గ్రౌండ్స్‌లో జరుగుతాయి. సెప్టెంబరు 30 వ తేదీలోగా ఎంట్రీలు హైదరాబాదు జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ కోశాధికారి శ్రీ ఎల్. వెంకటరామిరెడ్డికి పంపాలి.

—....

పోలీసు కస్టడీ నుండి హెడ్ కానిస్టేబుల్ పరారీ

మహబూబ్‌నగరు, సెప్టెం 27

ఇక్కడ జరిగిన పెక్కు దొంగతనాల కేసులతో సంబంధము ఉండిన అబ్దుల్ నబి అను ఒక హెడ్ కానిస్టేబుల్ దర్యాప్తు కొనసాగుతూ ఉండగానే పోలీసుల కస్టడీలో నుండి పారిపోయాడు.

పట్టపగలే మహబూబ్‌నగరులో పెక్కు సైకిళ్ళు దొంగతనాలు జరిగినవి. వాని ఫలితంగా ప్రజలు తమ సైకిళ్ళను హోటళ్ళ ముందు, జనసమ్మర్దంగల ప్రాంతాలలో వదలి వెళ్ళడానికి భయపడేనారు.

పోలీసు హెడ్ కానిస్టేబుల్ అబ్దుల్ నబీని అరెస్టు చేశారు. అయితే హెడ్ కానిస్టేబుల్ పోలీసులకస్టడీలో నుండే పారిపోయాడు. పోలీసులు అబ్దుల్ నబీ కోసం గాలిస్తున్నారు.

సాయిబాబా బోధనలను ప్రజలంతా ఆచరించాలి: కేశవయ్యజీ సందేశం

హైదరాబాద్, సెప్టెం 27

శ్రీ సాయిబాబా మహాసమాధి దినోత్సవ సందర్భమున స్వామీ కేశవయ్యజీ క్రింది విధంగా తెలియజేస్తున్నారు:-

షిర్డీ మహర్షి శ్రీ సాయిబాబా మహాసమాధి 45 వ వార్షికోత్సవము జరపడానికి మనం ఇక్కడ ఈ రోజు సమావేశమైనాము. మనది మహర్షుల యోగీశ్వరుల భూమి. వారు ఈ భూమిని పునీతంచేశారు. మానవాళికి భగవంతుని సహాయం, సలహాలు అవసరమైనప్పుడు, భగవంతుడు మానవుడుగా అవతరించుతూ వుంటాడు. మహర్షులు, యోగీశ్వరులు భగవంతుని అవతారములే. శ్రీ సాయిబాబా భగవంతుని మూర్తి.

ఈ పవిత్రసమయంలో శ్రీ సాయిబాబా బోధనలను అనుసరించి వారి ప్రతిభను వ్యాప్తిచేయడానికి మన జీవితాలను అంకితంచేయడము కంటే చేయగలిగిన సత్కార్యము వేరొకటి లేదు. ఆ మహనీయుని జీవితం ప్రేమమయం, త్యాగమయం, మానవ సేవకు అంకితమైనది. శ్రీ సాయిబాబా భౌతిక శరీరం వదిలినప్పటికీ, వారు మనతోనే వున్నారు. వారివాగ్దానాలు శిలాక్షరాలుగా వున్నవి; "అన్యథా శరణంనాస్తి, త్వమేవశరణంమమ"అని నా చెంతచేరిన వారితో నా సమాధి మాట్లాడుతుంది. నేను వారిని అనుసరించి తిరుగుతూవుంటాను. నేను మహాసమాధి అయిన తరువాత కూడా మీరు నన్ను తల్చుకొన్న క్షణములో నేను మీతో వుంటాను. భక్తుడు నమ్మి ప్రేమతోపిలిస్తే తక్షణం నేను అక్కడ సాక్షాత్కారము అవుతాను. నా ప్రయాణానికి రైళ్ళుఅవసరంలేదు".

మన సంస్కృతి పవిత్ర ప్రేమ, మతముపై ఆధారపడివున్నది. మన వ్యష్టి, సమష్టి జీవితాలను తీర్చిదిద్దుతున్న మహత్తర శక్తి మతం. రాత్రింబవళ్లు, షిర్డీలో అసంఖ్యాకులయిన భక్తులపై ప్రేమామృతాన్ని వర్షింపచేస్తున్నారు శ్రీ సాయిబాబా. తుదాక్షులకు తిండి ఇవ్వని, నగ్నశరీరులకు వస్త్రం ఇవ్వని, నిరాశ్రయులకు ఆచ్ఛాదనను ఇవ్వని మతంలో వారికి నమ్మకంలేదు. పురాణపఠనంద్వారా, సిద్ధాంతాలద్వారా, మూఢనమ్మకాలద్వారా, తర్కశీమాంస ద్వారా మోక్షసిద్ధించగలదనే నమ్మకం వారికి లేదు. మన శక్తిసామర్థ్యాలన్నింటిని వినియోగించి సాధించదగ్గ మహాత్కార్యము. భగవంతునివలె మనం కూడా కావడమే. అదే స్వేచ్ఛ; అదే ముక్తి. శ్రీ సాయిబాబా తన పరిపూర్ణమైన ఆధ్యాత్మిక జీవితంద్వారా, నిరాడంబరత ద్వారా, తరుగుట విరుగుటలేని, కకుణా సౌజన్యముల ద్వారా, తన చుట్టూవున్న వారిపై ప్రాబల్యము పొందివున్నారు. ఇప్పటికీ అనేకమంది భక్తులపై అదే ప్రభావం వుంటున్నది.

పసిపాపవలె షిర్డీ మహాయోగి వినమ్రుడు, అమాయకుడు. భక్తులసేవకుడనని ప్రకటించారు. మహారాజువలె ఎంతో వైభవంగా జీవించకలిగి కూడా వారు భిక్షాటనద్వారా సంపాదించుకొన్న ఆహారంతో ఫకీరువలె జీవిస్తూ వున్నారు. భిక్షుకులను ఈసడించక వార్ని సౌమనస్యంతో ఆదరించాలని శ్రీ సాయిబాబా వక్కాణించి చెప్పేవారు. వస్తువులు, ధనం వారి పాదాల వద్ద కుప్పలుగా పడేవి. వాటితో వారు మహారాజు అయివుండవచ్చును. ఏ రోజు ఎంతవస్తే అంతా ఆ రోజు పంచివేసేవారు. ఆయన మహాసమాధి అయిన రోజున వారివద్ద పదహారు రూపాయలు మాత్రమే వున్నవి. శ్రీ సాయిబాబా ఇలా అంటూ వుండేవారు: "అవసరములో వున్న వారికి మనం ఎంతెంతగా ఇస్తే మనకు అంతంతగా తిరిగివస్తూ వుంటుంది. కుల, మత, వర్ణవిచక్షణను పాటించక సహాయంచేస్తూ వుండాలి".

నిరుపమానమైన ఆధ్యాత్మిక ప్రబోధకుడు శ్రీ సాయిబాబా. వారి బోధనలు సార్వజనీనమైనవి. భగవంతుని ప్రార్థనవాణి ఒకే పరమాత్మను చేరుతుంది. శ్రీ సాయిబాబా హిందువులను, ముస్లింలను ఒకేవిధంగా సమప్రేమతో పిలిస్తూ ఆదరిస్తూ వుండేవారు. ఈనాడుకూడా శ్రీ సాయిబాబా మహాసమాధి వద్ద శ్రీ సాయిబాబా క్షేత్రాలలో హిందువులు, ముస్లింలు, పూజారాధనలు చేస్తూ వుంటారు.

శ్రీ కబీరు ముని ఇలా గానం చేశారు: "హరి తూర్పున వున్నాడు. అల్లా పశ్చిమంగా వున్నాడు. అయితే మీ హృదయంలో కి చూడండి. అక్కడ మీరు రాం, రహీం ఇద్దరిని చూస్తారు". అలాగే శ్రీ సాయినాథ్ కూడా హిందూ, ఇస్లామ్ మతాల మధ్య ఎలాంటి భేదాన్ని పాటించరు.

ఈ పవిత్రముహూర్తములో శ్రీ సాయిబాబా సూక్తులను జ్ఞాపకం చేసుకొని వాటిని సర్వదా అనుష్ఠించడానికి ప్రయత్నిద్దాం.

"ఆకలిగొన్నవారికి ఆహారం, దప్పికగొన్నవారికి నీరు, బట్టలేని వారికి బట్ట ఇవ్వండి. అట్టి సేవకు భగవంతుడు సంతోషిస్తాడు. బీదలపట్ల మొరటుగా, అమానుషంగా ప్రవర్తించకండి. వార్ని కసిరికొట్టకండి. ఇతరుల పరుష వాక్యాలను సహించండి. ఎప్పుడూ మృదువుగా, మధురముగా మాట్లాడండి. అదే సౌఖ్యానికి మార్గం ధర్మమార్గానికి బద్ధులైవుండి అన్ని సమయాలలో ప్రశాంతంగా, నిర్మలముగా వుండండి. ప్రపంచం తలక్రిందులయినా మీరు నిశ్చలత్వాన్ని కోల్పోకండి.

"అహం" అనే భావాన్ని త్యజించి, సర్వం ఆ భగవంతునికి అర్పణచేయడం పరమాత్మను పొందడానికి సులభమైన మార్గం అని గీతలో శ్రీకృష్ణభగవానుడు బోధించాడు. తల్లి, దండ్రి, దైవము అయిన గురువునందు పూర్తి విశ్వాసం వుంచి ఆయనకు ఆత్మార్పణ చేయాలని శ్రీ సాయిబాబా పదేపదే వక్కాణించారు. శ్రీ సాయిబాబా చేసిన ఈ బోధనల వల్ల ఎందరో ప్రయోజనంపొందారు. భగవంతుని సహాయంలో పూర్తి విశ్వాసం గలవారు ఆ సహాయాన్ని పొందకపోవడంఅనేదు లేదు.

శ్రీ సాయిరామ్ అందరిపై వారి దీవనలను వెదజల్లుగాక! వినిర్మలమైన, కరుణామయమైన, హృదాతనంగల నిలాడంబరత పూర్ణమైన తన వైభవోపేతమైన జీవితంద్వారా శ్రీ సాయిబాబా చూపిన నిత్యమైన సత్యమార్గమును, పరిధిలేని ప్రేమ మార్గమును శాశ్వతమైన శాంతిమార్గమును మన దేశము, ప్రపంచము అనుసరించాలని నేను గాఢముగా ప్రార్థిస్తున్నాను. మనపై వారిదీవెనలుండుగాక!

బహిరంగ సభ

సెప్టెంబరు 28నాడు సాయంత్రము 5 గంటల నుండి 9 గంటల వరకు సికింద్రాబాదు మార్కెట్ స్ట్రీట్‌లోని జమ్ షెడ్ హాలు సమీపాన శ్రీ సాయిబాబా మహాసమాధి దినోత్సవము జరుగుతుంది. ఆరు గంటలకు పూజ ప్రారంభమవుతుంది. అదేరోజు సాయంత్రం 5 గంటలకు బహిరంగ సభ జరుగుతుంది. శ్రీ పి. నాగేశ్వర రావు, యమ్. ఎస్. కోటీశ్వరన్, శిష్టా సుబ్బారావు ప్రసంగిస్తారు భక్తులు పాల్గొనవలసిందిగా సాయిబాబా సేవా సమాజం విజ్ఞప్తి చేస్తున్నది.

—....

లేబర్తి రేడియో గ్రామీణ వేదికకు బహుమతి

వరంగల్, సెప్టెంబరు 27

1961-62 సంవత్సరపు ప్రథమ బహుమతిగా లేబర్తి రేడియో గ్రామీణ వేదికకు రు. 500 విలువచేసే ఆధునిక వ్యవసాయ పనిముట్లను కలెక్టరు కె. సుబ్బారావు పంపిణీ చేశారు. ఈ ఉత్సవానికి జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ పి. ధర్మారెడ్డి అధ్యక్షత వహించారు.

వరంగల్ జిల్లాలోకెల్ల లేబర్తి రేడియో గ్రామీణ వేదిక ఉత్తమంగా ఎన్నికయినది.

వర్ధన్నపేట సమితి అధ్యక్షులు శ్రీ లక్ష్మీనరసింహారెడ్డి సభ్యులను అభినందించారు.

—..

"హిందీ భాషలో పదాల ఉత్పత్తి"

సోవియట్ భారతీయ విద్యాధ్యయన వేత్త పరిశీలన

మాస్కో, సెప్టెం 27

మాస్కోలోని ప్రాచ్య సారస్వత ప్రచురణాలయం ఇటీవల, యువసోవియటు పండితుడు అలెక్జీబుర్జదరోవ్, హిందీభాషలో పదాలవుత్పత్తి" అన్న అంశంమీద పరిశీలన జరిపి వ్రాసిన ఒక నూతన గ్రంథాన్ని ప్రకటించింది.

భారతీయ భాషా వుత్పత్తి శాస్త్రిలలో వచ్చిన ఉదాత్త గ్రంథాలలో ఇదొకటిగా పరిగణన కెక్కుతున్నది.

ఈ రచనలో ఆ పండితుడు, గడచిన పదిహేను సంవత్సరాలలో ముఖ్యంగా భారతదేశం స్వతంత్రమైన తరువాత హిందీపదజాలం ఎంత విస్తృతముగా పెంపొందిందో నిరూపించారు, దేశ భాషగా హిందీపొందిన పరిణామాన్ని ఆయన విపులీకరించారు.

భాష కూడా ఎంతో ఆధునికీకృతమైనదని అలెగ్జీబర్జదరోవ్ ఉద్ఘాటించారు. ఆసక్తిదాయకమైన ఈ రచన, పండితులలో భారతీయ భాషాధ్యయన వేత్తలలో పెద్ద చర్చలు రేకెత్తింపజేసింది.

పదాల ఉత్పత్తి సంబంధంగా యిందులో ప్రస్తావన కొచ్చిన సమస్యలు, హిందీ సాహిత్యాభ్యున్నతికి దోహదకారులు కాగలవని ప్రవీణులు చెబుతున్నారు.

అలహాబాదు విశ్వవిద్యాలయ విద్యార్థుల సమ్మె,

అలహాబాదు, సెప్టెం 27

అలహాబాద్ విశ్వవిద్యాలయ విద్యార్థులు ఐదువేలమంది విశ్వవిద్యాలయ విద్యార్థిసంఘం ఇచ్చిన పిలుపు ననుసరించి నేడు తమ తరగతులకుహాజరుకాలేదు.

విద్యార్థి సంఘ మాజీ అధ్యక్షులు నాగేంద్రసింగ్ చౌధురి మరికొందరు విద్యార్థులపై విధించిన నిర్బంధపు ఉత్తర్వుల ఉపసంహరించాలని ఎన్. సి. సి. పరేడ్‌లో పాల్గొనని విద్యార్థులకు జరిమానాలవేసే విధానాన్ని మానాలని వీరు సమ్మెజరుపుతున్నారు.

దాదాపు రెండువేలమంది విద్యార్థులు విశ్వవిద్యాలయ గేటుముందు కూర్చొని తోడి విద్యార్థులను విశ్వవిద్యాలయ అధ్యాపక సిబ్బందిని విశ్వవిద్యాలయంలోనికి ప్రవేశించకుండా అటకాయించారు.

విశ్వవిద్యాలయ అధికారులువిద్యార్థుల యూనియన్ యొక్క డిమాండ్లలో కొన్నింటిని అంగీకరించినందున ఈ సమ్మెను కొనసాగించాలో లేదో నిర్ణయించడానికై నేడు తిరిగి సమావేశమవుతున్నారు.

విశ్వవిద్యాలయ ఉపాధ్యాయులు డాక్టరు బలభద్రసాహా విద్యార్థులకు చేసిన విజ్ఞప్తిలో శాంతిని పరిపోషించాలని విశ్వవిద్యాలయ వ్యవహారాలు క్లిష్టంకాకుండా చేయాలని కోరారు. ఎన్. సి. సి. పరేడ్‌కు హాజరుకాని విద్యార్థులగూర్చి వారు 75శాతమైనా పరేడ్‌కు హాజరవాలని ఆ విధంగా హాజరయినచో జరిమానా వసూలు చేయబడకుండాచూస్తానని వైస్‌ఛాన్సలర్ హామీ ఇచ్చారు.

.....

అక్టోబరు 27 న విజయ దశమి, నవంబరు 15నదీపావళి

శ్రీశోభకృద్వత్సర ఋయాది మాస మహాసభల నిర్ణయము

హైదరాబాదు, సెప్టెం 27

ఫిల్ ఖానా వైశ్య భవనమున ఈ మధ్య దక్షిణాది మూడు రాష్ట్రాల జ్యోతిర్గణిత వేత్తలగు పంచాంగకర్తలయు, ధర్మశాస్త్ర పారంగతులగు విద్వాంసులయు, సభలు జరిగి తత్ఫలితముగా పైనిర్ణయము ఆస్తిక మహాజనులకంద జేయబడినది. ఈ సందర్భముగా కృష్ణాచార్య వర్జేకర్ గారిలా తెలుపుచున్నారు:

ఈ సభలలో స్వపక్షమునకు విజయం చేకూరలేదని కొందరు బాధపడుట స్వాభావికము. కాని సుప్రసిద్ధ జ్యోతిర్గణిత వేత్తలగు శ్రీ బి. మాధవశర్మ గారు ఇటువంటి సమయమున నాత్మనిగ్రహమును చూపుటకు బదులుగా పత్రికా ముఖమున సభాధ్యక్షులకు జ్యోతిశాస్త్రముల ప్రవేశము లేకపోవుటచే వారు తమవాదమును గ్రహింపజాలలేదనియు, కావునే ఆధారములేని తీర్పునిచ్చి పొరపడినయు జ్యోతిశాస్త్ర సిద్ధాంత గ్రంథములకు విరుద్ధమగు నాతీర్పును ప్రజలనుసరించరాదనియు, నిస్సందేహముగా సెప్టెంబరు 28వ తేదీన దసరా, అక్టోబరు 16 న దీపావళి జరుపుకొనవలయుననియు, నింకను కొన్ని వాక్యములను మహాసభా నిర్ణయమును తిరస్కరించు ధోరణిలో ప్రయోగించుచు నొక ప్రకటన గావించుట మిక్కిలి శోచనీయము.

దృగ్గణితవాదులను సభాముఖమున నెదిరించిన ప్రశ్నలు ముఖ్యముగా మూడుగలవు.

దృగ్గణితవాదులకుతిథ్యాదిస్వరూప నిర్ణయమున ప్రమాణ భూతములైన గ్రంథములేవి యనునది మొదటది.

దీనికి మాధవశర్మగారు మాకు సూర్యసిద్ధాంతము ప్రమాణమని తెలిపి అంతర లక్షణ తిథ్యాధి స్వరూపమును (ద్వాదశ భాగభోగాత్మకము) కృష్ణ ఫలకముపై రాశివక్రమున జూపుచు దీనికి యంత్రములాధారములని సమాధానయచెప్పి, పరోక్షముగాపాశ్చాత్య వేధశాలా ప్రాప్తమగు "నాటికల్ అలమానిక్" ప్రకృతమునకు ప్రమాణ భూతమని తనవాద పర్యవసానమును తేల్పిరి.

తిథ్యాది సాధన విషయమున దృక్సంస్కార ప్రతిషేధక వాక్యములు ప్రమాణములా కావా? ప్రమాణములైనచో దృక్సిద్ధతిథికల్పనసూర్య సిద్ధాంతామోదము నెట్లుబడయగలదు. అప్రమాణములైనచో సూర్యసిద్ధాంత ప్రామాణ్యమునకు తిలాంజలియేగదా యనునది రెండవది.

"బాణవృద్ధి రసక్షయాత్మక" మగు ధర్మశాస్త్రిసమోదిత తిథిమర్యాదను దృగ్గణితవాదులు దాటవలసియే వచ్చును గదా అపుడు. ధర్మశాస్త్రవిరోధమును వారెట్లు పరిహరింతురు అనునది మూడవప్రశ్న.

దీనివలన దృగ్గణిత వాదుల నుండి సభాముఖమున దృగ్వాద సమర్థకములగు నువపత్తి ప్రమాణములు నిర్ణయకర్తలు గ్రహించియే యుందురు.

మచ్చునకొకటి రెండు ధర్మశాస్త్ర, జ్యోతిశ్శాస్త్ర గ్రంథములలోని "బాణవృద్ధి రసక్షయాత్మక" తిథి మర్యాదా సూచకములగు వచనములు సూచింపబడుచున్నవి.

"సార్ధబాణ సపాదాంగ
ఘటీ వృద్ధి క్షయాన్వితః
గృహీతా ధర్మశాస్త్రేహి
తిథయో నిత్య కర్మసు
(విద్యారణ్య కృత దృగ్గణిత ప్రభ)

"రవీందుమంద సంసిద్ధ
త్తత్తత్తిథ్యాది భోగతః।
స్యాత్తాం తత్కాల బీజోత్థా
బాణవృద్ధి రసక్షయా॥"

"అతః పైతృక కార్యాదౌ
తత్కాం చర బీజిత్తః
బాణవృద్ధి రసక్షీణా
నాన్యా గాహ్యా తిథిః క్వచిత్"
(శ్రీనివాస తీర్థయధర్మ శాస్త్రము)

"వృద్ధి క్షయౌ స్తః పరమాశు
మౌతిథౌ సదా!
వ్యర్ధ రసాస్సాంఘ్రి
రసాశ్చ నాడికాః"

పర్యవసానమున కెట్లు తోడ్పడినవో సభకునిచ్చేసిన విద్వాంసులు, పంచాంగకర్తలు గ్రహించియే యుందురు.

మచ్చునకొకటి రెండు ధర్మశాస్త్ర, జ్యోతిశ్శాస్త్ర గ్రంథములలోని "బాణవృద్ధి రసక్షయాత్మక" తిథి మర్యాదా సూచకములగు వచనములు సూచింపబడుచున్నవి.

"సార్ధబాణ సపాదాంగ
ఘటీ వృద్ధి క్షయాన్వితః
గృహీతా ధర్మశాస్త్రేహి
తిథయో నిత్య కర్మసు
(విద్యారణ్య కృత దృగ్గణిత ప్రభ)

"రవీందుమంద సంసిద్ధ
త్తత్తత్తిథ్యాది భోగతః।
స్యాత్తాం తత్కాల బీజోత్థా
బాణవృద్ధి రసక్షయా॥"

"అతః పైతృక కార్యాదౌ
తత్కాం చర బీజిత్తః
బాణవృద్ధి రసక్షీణా
నాన్యా గాహ్యా తిథిః క్వచిత్"
(శ్రీనివాస తీర్థయధర్మ శాస్త్రము)

"వృద్ధి క్షయౌ స్తః పరమాశు
మౌతిథౌ సదా!
వ్యర్ధ రసాస్సాంఘ్రి
రసాశ్చ నాడికాః"

అశోకమెహతా వైఖరికి పి.ఎస్.పి. కార్యవర్గం అనంగీకారం

న్యూఢిల్లీ సెప్టెం 27

శ్రీ అశోకమెహతా ప్లానింగ్ కమీషన్ ఉపాధ్యక్ష పదవికి అంగీకరించడము, ఐక్యరాజ్యసమితికి భారత ప్రతినిధివర్గ సభ్యుడుగా వెళ్ళడానికి అంగీకరించడమూ పార్టీ దృక్పథానికి విరుద్ధంగా ఉన్నాయంటూ నేడిక్కడ సమావేశమైన ప్రజాసోషలిస్టు పార్టీ కార్యవర్గం నిర్ణయించింది. శ్రీ మెహతా దృక్పథంతో కార్యవర్గం ఏకీభవించలేదు.

శ్రీ అశోకమెహతాను ప్లానింగ్ కమీషన్ ఉపాధ్యక్షునిగా నియమించినట్లు నేడు అధికారప్రకటన వెల్వడింది కూడా.

—....

పిల్లలకోసం అంతర్జాతీయ సంగీత పాఠశాల

లండన్, సెప్టెం 27

సంగీతం చరిత్రలో విశేష సంఘటన ఒకటి లండన్‌లో కిందటివారము జరిగినది. పిల్లలకోసం సంగీతపాఠశాలను యెహూదీ మెనూహిన్ ప్రారంభించినారు. ఇట్టి పాఠశాలను ఏర్పాటుచేయవలెననే కోరిక శ్రీ మెనూహిన్‌కు చాలాకాలముగాఉండినది.

ఈ పాఠశాలకు వ్యవస్థాపకుడూ, అధ్యక్షుడూ, ఇట్లా చెప్పినారు.

"సంగీతంలో విశేష ప్రతిభను వ్యక్తంచేసే వివిధజాతుల, దేశాల బిడ్డలకోసం ఏర్పాటుచేశాను ఈ పాఠశాలను. బ్రిటన్‌లోని పెద్ద సంగీత కళాశాలలన్నిటి సహకారమూఉన్నది మాకు"

ప్రముఖ ఫ్రెంచి పియానోవిద్వాంసుడు మార్సెల్ గాజెల్ ఈ పాఠశాల ప్రధానాధ్యాపకుడుగా వ్యవహరించుతున్నారు. 7 నుంచి 18 సంవత్సరాల మధ్యవయస్సుగల 15 గురు విద్యార్థులతో ప్రారంభమైనది పాఠశాల.

వయొలిన్, పియానో, సెలో, వయొలా నేర్పుతారు. సాధారణ విద్యాశిక్షణకు అవరోధం రాకుండా ఉండేట్టుఈపాఠశాలలోబోధనాపద్ధతిని నిర్ధారించినారు.

....—

జకార్తాలో జపాన్ ప్రధాని ఇకెడా

మలేసియా వ్యవహారంలో మధ్యవర్తిత్వానికి అవకాశం

జకార్తా, సెప్టెం 27

జపాన్ ప్రధాని హాయాటో ఇకెడా ప్రెసిడెంట్ సుకర్నో ఆహ్వానముపై ఇక్కడికి మూడురోజులపర్యటనకై వచ్చారు. ఈతను ఫిలిప్పైన్‌ను నాల్గురోజులపాటు సందర్శించి జకార్తాకు చేరుకున్నారు. ఇక్కడినుండి ఆస్ట్రేలియా న్యూజీలాండ్‌కు వెళ్ళుతారు. మలేసియా వ్యవహారాన్ని పరిష్కరించడానికి వీరు తమసమ్మతిదాన్ని వ

పొట్టకు చల్లదనమును
చేకూర్చుటకు

పైత్యము
గుండెల్లో మంట
విరోచన బద్ధకము
మాన్పుటకు

బి.ఐ.
మిల్క్ ఆఫ్
మెగ్నీసియా

సత్వర పైత్యనాశిని, నెమ్మదైన విరోచనకారి

పెద్దలకు పిల్లలకు
గూడా మంచిది

బెంగాల్ ఇమ్యూనిటీ కంపెనీ
లిమిటెడ్

మూడో ప్రణాళికలో విద్యుచ్ఛక్తి అవసరాలు

తొలి సర్వేలో వెల్లడైన అంశాలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 27

తృతీయ ప్రణాళికా కాలంలో విద్యుచ్ఛక్తి అవసరాలు సాలుకు 20. శాతం చొప్పున హెచ్చుతున్నాయని దేశంలో జరిగిన తొలి సాలుసరి విద్యుచ్ఛక్తి సర్వేవల్ల తెలుస్తోంది. దేశంలో విద్యుచ్ఛక్తి అవసరాలు ప్రథమ ప్రణాళికా కాలంలో సాలుకు 9.6 శాతం చొప్పున, ద్వితీయ ప్రణాళికా కాలములో సాలుకు 14.9 శాతం చొప్పున హెచ్చాయి.

దేశంలో ఉత్పత్తి అవుతున్న విద్యుత్తులో నూటికి 60 నుంచి 70 వంతుల వరకూ పరిశ్రమలే వినియోగించుకుంటున్నాయని యీ సర్వే ఫలితంగా వెల్లడయింది. వచ్చే రెండు, మూడు పంచవర్ష ప్రణాళికా కాలంలోకూడా పరిశ్రమలలో విద్యుత్తు వాడకం యిదే నిష్పత్తిలో వుంటుందని అంచనా.

1965-66 నాటికి దేశంలో విద్యుదుత్పాదన శక్తి 10,943 మెగావాట్లకు పెరుగుతుందని అంచనా.

విద్యుచ్ఛక్తి సర్వే సంఘం 1962 డిసెంబరులో నెలకొల్పబడింది. 1968 జూలైలో యీ సంఘం సర్వే పూర్తి చేసింది.

ఏలక్కాయల వ్యాపారానికై సహకార సంఘాలు

న్యూఢిల్లీ, సెప్టెం 27

ఏలక్కాయలు ఎక్కువగా పండించబడే కేరళ, మహారాష్ట్ర, మైసూర్, పశ్చిమ బెంగాల్‌లలో సహకార మార్కెటింగ్ సొసైటీలు ఏర్పరచబడుతాయి.

1940 నుండి మద్రాసు రాష్ట్రములోని వట్టివిరన్‌పట్టిలో ఏలక్కాయల సహకార మార్కెటింగ్ సొసైటీ విజయవంతముగా పనిచేస్తున్నది. యీ సొసైటీ సభ్యులకు పరపతి సౌకర్యాల కల్పించడమేకాక కమిషన్ ప్రాతిపదికపై ఏలక్కాయల వ్యాపారాన్ని చేస్తున్నది. దీనిలో 1966 మంది సభ్యులున్నారు. 1961-62లో యీ సంస్థ 1.8 లక్షల పౌండ్ల ఏలక్కాయల వ్యాపారాన్ని చేసింది.

అనుమతిలేకుండా విమానాన్ని తీసుకొని కరాచికి ఉడాయింపు

డేనియల్ వాల్కాట్ అను ఒక యు. ఎస్. జాతీయుని ప్రవర్తన

న్యూఢిల్లీ, సెప్టెం 27

సఫర్‌జంగ్ విమానాశ్రయములో ఉన్న తన సైపరు పి. ఎ. 28 విమానాన్ని పరీక్ష కొరకు ఎగిరిస్తానని చెప్పి డేనియల్ హెచ్. వాల్కాట్ ఢిల్లీ నుండి పాకిస్తాన్‌కు తప్పించుకొని పోయాడు.

ఈతని విమానాన్ని అటకాయించడానికి భారత విమాన దళపు రెండు హంటర్ విమానాలు వెన్నాడేలోగా వాల్ కాట్ విమానం భారత దేశ సరిహద్దుల దాటి పోయినది. మన దేశం అత్యవసర పరిస్థితిలోఉన్న తరుణంలో పట్టపగలు 12-30 గంటలకు గురువారంనాడు జరిగిన ఈ సంఘటన అందరికి ఆందోళనను కల్గిస్తున్నది. విమానాశ్రయ అధికారులు జాగ్రత్తగా ప్రవర్తించ లేదు. డ్యూటీపై గల చౌకీదార్ వాల్కాట్ తన విమానాన్ని తీసుకొని ఉడాయించే తయ్యారిలో ఉన్నాడని చెప్పినా విమానాశ్రయ అధికార్లు చెవిన పెట్టలేదట. వాల్కాట్ తన విమానంలో నూనెను నింపుకుంటున్నప్పుడు చౌకీదార్ డ్యూటీపై గల అధికార్లకు చెప్పాడట.

వాల్కాట్ యు. ఎస్. జాతీయుడు ట్రాన్స్ అట్లాంటిక్ ఎయిర్‌వేస్ అధ్యక్షుడు. ఢిల్లీ సబ్‌జడ్జి డి. ఆర్. ఖన్నా ఇప్పుడు ఉదయించిన విమానాన్ని పాలం విమానాశ్రయంలోగల మరో ఇతని విమానం డి. సి. సైమాస్టర్‌ను తీసుకొని వెళ్ళగూడదని ఉత్తర్వు చేశాడు. న్యూఢిల్లీ మెజిస్ట్రేట్ ఎల్. ఎన్. కాక్కర్ కోర్టులో డిపాజిట్ ఉంచిన రూ. 20 వేలు గూడా ఈతను తీసుకొనడానికి వీలులేదని ఉత్తర్వు చేయబడి ఉండెను. బొంబాయిలోని మెస్సర్స్ తాతాసన్స్ వారు ఈతని నుండి తమకు రూ. 63530 రావాలని కోర్టులో కేసు పెట్టారు గూడా.

భారత దేశం నుండి అనుమతి లేకుండా వెళ్ళిపోయి వాల్కాట్ విదేశీయుల రిజిస్ట్రేషన్ చట్టాన్ని ఉల్లంఘించాడని ఫారిన్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ తెలిపాడు.

వాల్కాట్ భారత దేశంలో పెక్కు మందికి డబ్బు బాకీ ఉన్నాడట.

లండన్ ప్రదర్శనలో భారతీయ కళాకారుల కళాఖండాలు

లండన్, సెప్టెం 27

కామన్‌వెల్త్ ఇన్‌స్టిట్యూట్‌లో సెప్టెంబరు 19న ప్రారంభమైన కళా ప్రదర్శనలో ఇద్దరు భారతీయులు- ఆషూరాయ్, విరేన్‌సాహై తయారు చేసిన కళాఖండములను కూడా ప్రదర్శించుతున్నారు.

కామన్‌వెల్త్ దేశాలకు చెందిన 16 గురు కళాకారుల కళాఖండములను చూపిస్తున్నారు ప్రదర్శనలో. బ్రిటన్‌లో పనిచేస్తున్న కామన్‌వెల్త్ కళాకారులను పరిచయం చేసి కళాభ్యున్నతికి వారి కృషిని విశదం చేయడం రెండు సంవత్సరాల కొకసారి జరిగే యీ ప్రదర్శన యొక్క లక్ష్యము.

ఆస్ట్రేలియా, బ్రిటిష్ గయానా, కెనడా, శ్రీలంక, న్యూజీలెండ్, పాకిస్తాన్, రోహిడీషియా, ఇండియాల కళాకారులు తయారు చేసిన కళాఖండములను ఇప్పటి ప్రదర్శనలో చూపిస్తున్నారు.

నయాసాలాండ్‌కు జులై 6న స్వాతంత్ర్యం

లండన్, సెప్టెం 27

మధ్య ఆఫ్రికాలోని బ్రిటిష్ ప్రొటెక్టొరేట్ నయాసాలాండ్ 1964 జులై 6 వ తేదిన స్వాతంత్ర్యాన్ని పొందగలదు. బ్రిటిష్ ప్రభుత్వ మధ్య ఆఫ్రికా వ్యవహారాల మంత్రి ఆర్. ఎ. బట్లర్ నయాసాలాండ్ ప్రధాని డా॥ హాస్టింగ్స్ బండా సంప్రదించినమీదట ఈ తేది నిర్ణయింపబడినది.

ఈజిప్టులోనూనె అన్వేషణ

ఫిలిప్స్ ఆయిల్ అనుఅమెరికా సంస్థతో ఒప్పందం

కైరో, సెప్టెం 27

మునుపెన్నడూ జరుగనంత పెద్ద ప్రయోజనకరమైనఒప్పందాన్ని ఈజిప్టు ఫిలిప్స్ ఆయిల్ అను అమెరికా సంస్థతో కుదుర్చుకున్నట్లు నేడు ప్రకటించబడింది. ఈ సంస్థ 3 లక్షల 70 వేల చదరపుమైళ్ల ప్రాంతంలో నూనెబావుల్ని అన్వేషిస్తుంది. పన్నెండేళ్లలో ఈఅన్వేషణకార్యక్రమముసాగుతుంది, నూనె లభించని ప్రాంతాలు తిరిగి ఈజిప్టు అధీనం చేయబడుతాయి.

ఫిలిప్స్ ఆయిల్ సంస్థ ఈ నూనెఅన్వేషణకై పది సంవత్సరాల్లో 3 కోట్ల డాలర్లు వెచ్చిస్తుంది. ఈ నూనె పరిశ్రమద్వారా కంపెనీకి లభించే లాభాల్లో 75శాతం లాభాలు ఈజిప్టుకే చెందుతాయి.

బండారు నాయకే స్మారకార్థం ప్రత్యేక తపాలా బిళ్ళ

కొలంబో, సెప్టెం 27

నేడు స్వర్గీయ బండారునాయకే స్మారక దినోత్సవం సందర్భంగా వది సెంట్లు విలువచేసే ప్రత్యేక తపాలా బిళ్ళను, బండారు నాయకే ఉపన్యాసాలు. రచనలుగల గ్రంథాన్నిసింహళ ప్రభుత్వం విడుదల చేసింది. బండారు నాయకే సమాధివద్ద ప్రార్థనలు జరిగాయి.

బి.యెడ్. ఉపాధ్యాయులకు పూర్తి జీతం

హైదరాబాద్, సెప్టెం 27

1-11 56 తర్వాత కూడా అపాయింట్ అయిన బి యెడ్. ట్రైనింగ్ పొందిన ఉపాధ్యాయులకు విద్యాశాఖ పూర్తి జీతాలు చెల్లించాలని గవర్నమెంట్ ట్రైనింగ్ కాలేజీలో జరిగిన రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం సమావేశంలో విజ్ఞప్తి చేయబడింది.

ఇండియన్ ఏర్‌ఫోర్స్‌లో రిక్రూట్‌మెంట్

ఇండియన్ ఏర్‌ఫోర్స్‌లో ఏర్‌మన్ కొరకు రిక్రూట్‌మెంటు గలదు

వయస్సు: జాబితాలో చేరిన తేదినుండి 17 నుండి 20 సంవత్సరములు.

విద్యాయోగ్యతలు: మెట్రిక్యులేషన్ లేక సమానమైన పరీక్ష సాంకేతిక వృత్తులకు సైన్సు, లెక్కలు చదివి యుండవలెను. 6 గ్రూప్ వృత్తులకు నాన్ మెట్రిక్స్ దరఖాస్తులు పరిశీలించబడును.

శరీర దార్ఢ్యం: ఎత్తు 5' అంతకంటె ఎక్కువ, చెస్టుకొలతలు 80" గాలి పీలిస్తే 32" బరువు 105 పౌండ్లకంటె తక్కువ వుండకూడదు. దృష్టి, వినిపించుట, సాధారణ ఆరోగ్యం, మామూలు స్థాయిలో వుండవలెను.

ఎన్నిక: రిక్రూట్‌మెంట్ ఆఫీసులో ఇవ్వబడే పరీక్షలు ప్యాసగుటనుబట్టి వుండును.

అర్హులైన అభ్యర్థులు వ్యక్తిగతంగా తమ స్వంత ఖర్చుపైన ఏర్‌ఫోర్స్ రిక్రూటింగ్ ఆఫీస్ నెం: 1. ట్రాన్స్‌పోర్టు ట్రయినింగ్ వింగ్, ఏర్‌ఫోర్స్‌స్టేషన్, బేగంపేటయందు ప్రతి సోమవారం ఉదయం 7-30 గం. దిగువ చూపబడిన ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావచ్చును.

I విద్యాయోగ్యతల సర్టిఫికెట్ (మెట్రిక్) ఎస్. ఎస్. ఎల్ సి/ ఎస్ ఎస్ సి/)

II గెజిటెడ్ ఆఫీసర్‌చే సంతకం చేయబడిన నడవడి సర్టిఫికెట్ హెడ్‌మాస్టర్, ప్రిన్సిపాల్‌చే గత 6 మాసములలోపు యివ్వబడియున్నట్టిది.

అభ్యర్థులను దిగువ ప్రదేశములలో పరీక్షించుట/ ఇంటర్ వ్యూ చేయబడును.

ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజి ఆఫీసు, ఆదిలాబాద్, 4-10-1968 ఉదయం 10-0 గం॥

ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజి ఆఫీసు, నాగార్జున సాగర్ 9-10-68 ఉ॥ 10-0 గం॥

ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజి ఆఫీసు, కర్నూల్ 14-10-68 ఉ॥ 10-0గం॥

ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజిఆఫీసు, విశాఖపట్నం 23-10-68 ఉ॥ 10-0 గం॥

నెం: 29 ఆంధ్రా నావల్ ఎన్. సి. సి. యూనిట్: తిరుపతి: 26-10-68 ఉ॥ 10-0 గం॥ సికింద్రాబాద్ (బేగంపేట) వద్ద అభ్యర్థులు శుదిగా పంపేవరకు పరీక్షలు, ఇంటర్‌వ్యూ, వైద్యపరీక్షలకొఱకు 4, లేక 5 రోజులు వుండవలెను. అభ్యర్థులు భోజనవసతి ఏర్పాట్లు తామే చేసుకోవలెను.

మశూచి నిర్మూలన ద్వారా అంధత్వ నిర్మూలన

మనరాష్ట్రంలో 3లక్షల అంధులున్నారని డాక్టర్ పి. శివారెడ్డి వెల్లడి

హైద్రాబాదు, సెప్టెం 27

ప్రపంచంలోగల పది మిలియన్‌ల అంధులలో ఐదింట ఒకవంతు మనదేశములో ఉన్నారని సరోజిని దేవి నేత్ర వైద్యశాల సూపరింటెండెంట్ డా॥ పి. శివారెడ్డి తెలిపారు.

"మశూచి వ్యాధి మరియు నేత్రాలు" అన్న అంశంపై ఎ.ఐ.ఆర్ రేడియో కేంద్రం హైద్రాబాదునుండి ప్రసంగిస్తూ డాక్టరు రెడ్డి అంధత్వం తరచుగా మశూచివల్ల కల్గుతుందని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో మూడు లక్షల మంది అంధులున్నారు.

మశూచి వ్యాధి తరచుగా పిల్లలకు వస్తూఉంటుంది. ఈ వ్యాధివల్ల అంధులైన బాలురు వారికుటుంబానికి సమాజానికి, దేశానికి శాశ్వతంగా భారమవుతారు. మశూచి వ్యాధిని నిర్మూలించవచ్చును. ఈవిధంగా పిల్లలకు ఈ వ్యాధివల్ల అంధత్వం రాకుండా నిరోధింపగల్గుతాము. పెక్కు దేశాలలోను మశూచి వ్యాధి పూర్తిగా నిర్మూలింపబడినది.

ఇరాక్ అధ్యక్షుని పాకిస్తాన్ సందర్శన

కరాచి, సెప్టెం 27

ఇరాకురిపబ్లికు అధ్యక్షులు జనరల్ ఆరిఫ్ పాకిస్తాన్‌ను త్వరలోదర్శిస్తాడు. తమ దేశాన్ని సందర్శించ వలసిందిగా ఈతనిని ప్రెసిడెంటు ఆయూబ్ ఖాన్ ఆహ్వానించాడు. ఇంకా ఈతని పర్యటన తేదీలు నికరపరచ బడలేదు.

సాధారణ గ్రామస్థుని ఇంటికి వెళ్లిన ప్రధాని నెహ్రూ

పూవులమ్మేవారి ఉత్సవానికి వెళ్ళుతూ

న్యూఢిల్లీ, సెప్టెం 27

ప్రధాని నెహ్రూ నిన్న చౌధరి దివాన్‌సింగ్ అనుబాత ఉదార హృదయుని ఇంటికివెళ్ళి ఆతని కుటుంబంతో పదిహేను ని ముషాలు గడిపారు. ఖుతుబ్‌మీనార్‌కు సమీపంలోగల మెహరావులీవద్ద జరిగే పూవులమ్మేవారి ఉత్సవానికి వెళ్లుతూ ప్రధాని ఈతనిఇంట ఆగారు.

చౌధరి దివాన్‌సింగ్ లడోసరాయ్ గ్రామవాసి. ఈ గ్రామం మెహరావులికి రెండుమైళ్ళదూరం ఉంటుంది. ప్రధాని తమఇంటికి రావడంతో అధిక సంతోషాన్ని అనుభవించి ఈతను తన జీవితనాంధ నెరవేరిందన్నాడు.

చౌధరి దివాన్‌సింగ్‌కు ఒక కాలు లేదు, ఈతను తరచుగా ప్రధానిఇంటికి వెళ్ళుతుంటాడు. ఢిల్లీచుట్టపట్లగల తన భూములు చాలా వివిధ ప్రజా సంస్థలకు ఇచ్చారు. జాతీయ రక్షణకృషికి సాయశక్తులా తోడ్పడుతున్నాడు.

గ్రామీణవాలంటీర్ దళం

ఏర్పాటయిన పంచాయత్‌లకు ఆర్థిక సహాయం

న్యూఢిల్లీ, సెప్టెం 27

గ్రామీణ వాలంటీర్ దళం, రక్షణకు సంబంధించిన కార్యకలాపాలలో పాల్గొనే కార్మిక వ్యవస్థ కార్యక్రమాలు సమన్వయ పరిచే విషయమై సిఫారసులు చేయటానికి సమాజవికాస, సహకార మంత్రిత్వ శాఖవారు ఒక సంఘాన్ని యేర్పాటుచేశారు. పంచాయతీ ప్రాంతాలలో దృఢకాయులైన వయోజనులు, కనీసం నూటికి 25 మందయినా గ్రామీణ వాలంటీర్ దళంలో చేరాలని, ఆ పంచాయతీలకు ప్రభుత్వం సమ మొత్తం గ్రాంటు-ఆర్థికసహాయం చేయాలనీ ఆ సంఘం సిఫార్సు చేసింది.

ఇతర సిఫారసులు.

గ్రామీణ వాలంటీర్ దళం ఏర్పాటు చేసే కార్యక్రమాలలో సంవత్సరానికి కనీసం 12 రోజులయినా, శ్రమదానం చేస్తానని మాటిచ్చే వారినే ఆ గ్రామీణ వాలంటీర్ దళంలో చేర్చుకోవాలి.

పూర్తిగా గానీ, కొంతవరకు గానీ శ్రమదానం చేయవలసిన పద్ధతిని యేర్పాటు చేసే కార్యక్రమాల విషయంలో పంచాయతీలు ప్రత్యేక శ్రద్ధ వహించాలి. అటువంటి కార్యక్రమాలకు ప్రభుత్వం, నిపుణులయిన కార్మికులను పంపే రూపంలోనూ, వస్తు సామగ్రులు మొదలయినవి ఇచ్చే రూపములోనూ సహాయం చేయాలి.

గ్రామాలలో నిర్వహించబడే కార్యక్రమాలకు పంచాయతీలు గ్రామాలలోని అగడలాన్ని పూర్తిగా వినియోగించుకోవాలి. అవసరమైతే రాష్ట్రాలు యిందుకు అనుగుణముగా చట్టాలు యేర్పరచాలి.

చిన్నరకం సేద్యపు సౌకర్యాలూ, భూసార సంరక్షణ, చెట్లను నాటటం మొదలయినట్టి వ్యవసాయోత్పత్తి కార్యక్రమాలకు ప్రాముఖ్యమివ్వాలి.

స్వచ్ఛంద కృషి అవసరమై, పంచాయతీసమితులు, జిల్లా పరిషత్తుల పర్యవేక్షణ క్రిందకు వచ్చే అభివృద్ధి కార్యక్రమాలను స్వచ్ఛంద సంస్థలు, అనుబంధ సంస్థలు యేర్పాటుచేసే కార్యక్రమాలతో సహా) తత్సంబంధమయిన పంచాయతీరాజ్ సంస్థలు సమన్వయ పరచాలి.

కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి డాక్టరు రామ్‌సుభాగ్‌సింగ్ అధ్యక్షతన ఈ సంఘాన్ని యేర్పాటుచేశారు. ప్రణాళికా సంఘం సభ్యుడు డాక్టరు వి. కె. ఆర్. వి. రావు, ఆంధ్రప్రదేశ్ ప్రణాళికాశాఖ మంత్రి డాక్టరు ఎమ్. చెన్నారెడ్డి మున్నగువారు ఇందులో సభ్యులు.

12వ సంయుక్త వారం!



రెండు థియేటర్లలో 3 ఆటలు: 2-45, 6-00, 9-30

4వ సంయుక్త వారం!

అలంకార్ చిత్రా (హైద్రాబాద్) సమర్పించు:

నాగదేవత (తెలుగు)

తా: అంజలీదేవి, మహిపాల్, శశికళ, బి. ఎమ్. వ్యాస్, నిరంజన్‌శర్మ.

కమల్ - హైద్రాబాదు
రాజేశ్వర్ - సికింద్రాబాదు

ఆటలు: 3-00, 6-15, 9-30.

—ఉషా ఫిల్మ్స్ విడుదల.

నేటి రాత్రి
సదాశివ్ చిత్రాస్:

బేగానా

నిర్మాత, దర్శకుడు:
సదాశివ్ జె. రావ్‌కవి

సంగీతం:
సపన్ జగ్‌మోహన్

ధర్మేంద్ర, సుప్రియ, సైలేష్‌కుమార్, మాధవీ, బద్రీప్రసాద్, సునిల్ కుమార్, మాస్టర్‌రాజు, మాస్టర్‌అనిల్, బాబ్లు, అగ.

రాయల్ - హైద్రాబాద్
అలంకార్ - సికింద్రాబాద్

నేడు, రేపు 4 ఆటలు:-
12-30, 3-30, 6-30, 9-30.

—బాలాజీ పిక్చర్స్ విడుదల.

6వ సంయుక్త వారం!

శ్రావ్యమైన సంగీతంతో 3 గంటల వినోదంఇచ్చే చిత్రం.

సుభాష్‌దేశాయ్ సమర్పించు:

బ్లఫ్‌మాస్టర్

తా: షమ్మీ, పూర్, సైరాబాను, లలితాపావర్, మోహన్‌ఛోటి, టున్ టున్, ప్రాణ్.

దర్శకత్వం:
మన్‌మోహన్ దేశాయ్

సంగీతం:
కళ్యాణ్‌జీ ఆనంద్‌జీ

అశోక్ - హైద్రాబాద్
మినర్వా - సికింద్రాబాద్

ఆటలు: 3-15, 6-30, 9-30

మరియు రీగల్ - పారంగాబాద్

—రమేశ్ ఫిల్మ్స్ విడుదల



హైద్రాబాద్-ఎ

సెప్టెంబరు 29 ఆదివారం

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని (విజయవాడ నుండి రిలే) 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 సంగీతశిక్షణ (విజయవాడ నుండి రిలే), 7-30 అమరవాణి, 7-45 దేవేంద్ర ముద్దేశ్వర్: వేణువు, 8-00 అం-వా, 8-15 దేశభక్తి పాటలు, 8-30 సుబద్ధ సంగీత్, 8-45 పిల్లలకు పాటలు (ఉర్దూ), 9-00 బచ్చోంకేలియే, 9-30 వీణ: నిలయవిద్వాంసుడు, 9-50 హే మేరే దేవతన్ కేలోగో: లతా మంగేశ్కర్, 10-00 సంగీత కచేరీ, 11-00 ప్రసారసమాప్తి.

మ॥ 12-30 చిత్రజగత్, 1-00 రంగవల్లి, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 ప్రాదేశిక్ సుగం సంగీత్, 2-10 ఉ-వా, 2-20 బాల వినోదం, 3-00 నాటిక (విజయవాడ నుండి రిలే), 4-00 ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ప్రస్తుతాంశము, 6-20 నగరవాణి, 7-00 తె-వా, 7-15 మెహఫిల్-ఇ-మేర్: స్వీయకవిత [ఉర్దూ], 7-30 ప్రసంగం (ఉర్దూ), 7-40 విరామ సంగీతం, 7-45 హైద్రాబాదు బివలె, 8-00 చిత్రసీమ, 8-30 ఢిల్లీ నుండి రిలే, 8-45 దేవేంద్ర ముద్దేశ్వర్: వేణువు, 8-55 ప్రస్తుతాంశం, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 (ఢిల్లీ నుండి రిలే), 9-45 హైద్రాబాద్ బి వలె, 10-30 అం-వా, 10-35 ప్రసారసమాప్తి.

హైద్రాబాదు బి

కడప

252.1 మీ (1190 కిలోసై)

విశాఖపట్నం

(322.6 మీ 930 కిలోసై)

(హైద్రాబాదు మాత్రమే)

89.42 మీ (3355 కిలోసై)

ఉ॥ 6-30 హైద్రాబాదు ఎ వలె 7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై)

8-00 హైదరాబాదు ఎవలె, 8-30 వయొలిన్ త్రయం, 9-30 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 12-30 హైద్రాబాదు ఎ వలె, 2-10 ఎం. ఎస్. సుబ్బులక్ష్మి. 2-20 హైద్రాబాదు ఎ వలె, 4-00 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైద్రాబాదు ఎ వలె, 6-20 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె-వా, 7-15 గ్రామస్థులకార్యక్రమము, 7-30 వాద్యగోష్ఠి: నిలయ విద్వాంసులు, 8-00 హైద్రాబాదు ఎ వలె, 8-45 లలిత సంగీతం, 8-55 హైద్రాబాదు ఎ వలె, 9-15 భారత దేశం: చైనాభూతం, 9-25 విరామ సంగీతం, 9-30 హైద్రాబాదు ఎ వలె, 9-45 సంగీతామృతం: వేదునూరి కృష్ణమూర్తి, 10-30 హైద్రాబాద్ ఎ వలె, 10-35 ప్రసారసమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుభోదయం, 6-35 ప్రసార విశేషాలు, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని, 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ, 7-30 అమరవాణి (హైద్రాబాదు నుండి రిలే), 7-45 త్యాగరాజకృతి సమామ్నాయము, 8-00 అం-వా, 8-15 దేశభక్తి గేయాలు, 8-30 పాల వెల్లి, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 రామవరపు సుబ్బారావు: వీణ, 1-00 రంగవల్లి (హైద్రాబాద్ నుండి రిలే), 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 ప్రసార సమాప్తి.

3-00 విసర్జన టాగూరు నాటికకు తెలుగు సేత, 4-00 ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 నేటి విశేషం, 6-20 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 రేవతి రత్నస్వామి, 8-00 రాణి రుద్రమదేవి సంగీత రూపకం రచన: కరుణశ్రీ, 8-30 ఢిల్లీ నుండి రిలే, 8-40 ఫిల్మ్ సంగీతం, 8-55 ప్రస్తుతాంశము, 9-00 అం-వా, 9-15 భారతదేశము: చైనాభూతము 9-25 ఈనెల పాట, 9-30 ఢిల్లీ నుండి రిలే), 9-45 లలిత సంగీతం: ఎస్. గోపాలరత్నం, 10-00 రామవరపు సుబ్బారావు: వీణ, 10-30 అం-వా, 10-35 ప్రసారసమాప్తి.

Telesonic
RADIO



NOTED FOR
QUALITY
PERFORMANCE
RELIABILITY

MADE BY TELESONIC INDUSTRIES NEW DELHI

DISTRIBUTORS FOR: MAHARASHTRA, MYSORE, ANDHRA PRADESH

MODERN ELECTRONICS
BANK ROAD, HYDERABAD, A.P.
DEALERS TO BE APPOINTED IN UNREPRESENTED AREAS

ప్రతి సైజుకు తగిన మోడల్స్‌లో అధిక శ్రేణిలోగల నగదు లేక వాయిదాల పద్ధతిన లభించును.

నియామకమైన డీలర్లు:

విజయ ఎలక్ట్రానిక్స్, సికింద్రాబాద్.
సిటీ రేడియోహౌస్, మోజంజాహిమార్కెట్, హైద్రాబాద్.
మెల్‌వాణి రేడియోహౌస్, స్టేషన్‌రోడ్, హైద్రాబాద్.
వై. మల్లయ్య రేడియోహౌస్, స్టేషన్‌రోడ్, రంగల్. A. A.

నేటి రాత్రి నేటి రాత్రి
రంజీత్ ఫిల్మ్స్:

అకేలి మత్ జైయో

తా॥ మీనాకుమారి, రాజేంద్రకుమార్, మినోముంతాజ్, చార్లీ, అగ.

దిల్‌షాద్ (హైద్రాబాద్) మనోహర్ (సికింద్రాబాద్)

నేడు, రేపు 4 ఆటలు: 12-00, 3-15, 6-30, 9-30.

మరియు విజయ-లాతూర్. అప్సరా-పారంగాబాద్

—శ్రీ పిక్చర్స్ విడుదల

నేడు 3-0 గం॥ విడుదల

రాజశ్రీ పిక్చర్స్:

సతీ అనసూయ

(కొత్త ప్రింటు)

తా: ఎన్. టి. రామారావు, అంజలీదేవి, జమున, రేలంగి, గుమ్మడి.

సుభాష్- ముషీరాబాద్

ఆటలు: 3-0, 6-15, 9-30.

ఉదయం: 11-0 గం॥ ఆట: "అరబ్ వీరుడు జబక్"

పామర్రు లలితకళా సమితి వార్షికోత్సవము

పామర్రు, సెప్టెం 27

సెప్టెంబరు 21 వ తేదీ సాయంత్రం 6 గంటలకు ఉద్యోగుల రిక్రియేషన్ క్లబ్బులో పామర్రు లలితకళా సమితి వార్షికోత్సవం జరిగింది.

డా॥ శ్రీ పి. ఆర్. కె. శర్మగారు సభకు అధ్యక్షత వహించారు. శ్రీ మిక్కిలినేని సుబ్బారావుగారు దైవ ప్రార్థన చేశారు.

కాటూరి వెంకటేశ్వరరావు వేమూరి రాంజీరావు, త్రిపురనేని గోపీచంద్, అల్లూరి సత్యనారాయణ రాజు, భూపతిరాజు సుబ్బరాజు, పింగళి వెంకయ్య, మల్లిపూడి వళ్ళంరాజు, గరికపాటి రాజారావు, ఈడుపుగంటి రత్నమాంబ, పొణకా కనకమ్మగార్లు అస్తమించినందుకు సంతాప తీర్మానమును గావించారు. సభ్యులందరు లేచి నిలబడి రెండు నిమిషములు మౌనము వహించారు.

అధ్యక్షులు లలితకళాసమితి చేసిన సేవను కొనియాడారు. శ్రీ కోగంటి దుర్గామల్లికార్జునరావు కార్యదర్శి నివేదికను చదివారు.

[illegible] ప్రజలు ప్రభుత్వము కళాకారులను [illegible] ప్రోత్సహించాలని శ్రీయుతులు టి. [illegible], యం. సుబ్బారావు [illegible] ఘాటికల [illegible] పాల్గొనగిన దాతల [illegible] సమాజము [illegible] ము చారప్పాదయులకును అభినందనము లర్పించారు.

లలితకళల యభివృద్ధికి పాటుపడుచున్న సంస్థలకు ప్రతివంత్సరము ఆర్థిక సహాయముచేసి ప్రోత్సహించవలసిందని రాష్ట్ర కేంద్రప్రభుత్వములను అర్థించారు.

శ్రీ యన్. టి. రామారావుగారిని గౌరవాధ్యక్షులనిగా, శ్రీ పి. ఆర్. కె. శర్మగారిని అధ్యక్షులనిగా, శ్రీ జి. టి. రాజుగారిని ఉపాధ్యక్షులనిగా, శ్రీ కోగంటి దుర్గామల్లికార్జునరావుగారిని కార్యదర్శిగా, శ్రీ జి. వెంకటసుబ్బయ్యగారిని కోశాధికారిగా, శ్రీయుతులు యం. సుబ్బారావు, కె. ఆర్. కె. మూర్తి. యం. కుటుంబరెడ్డి, బి. అర్జునరెడ్డి, సి. హెచ్. సూర్యాజీరావు, బి. బుచ్చిరెడ్డి, బి. అగ్గయ్యగార్లను సభ్యులనుగా ఎన్నుకున్నారు. శ్రీ గడియారం సుబ్రహ్మణ్యంగారు వందనసమర్పణ చేశారు.

పొణకా కనకమ్మగారి స్మారక సభ

భారతసమితి ఆధ్వర్యమున శ్రీ దత్తాత్రేయ విద్యాలయంలో ఇటీవల శ్రీమతి పొణకాకనకమ్మగారి స్మారక సభ జరిగింది.

శ్రీ కోగంటిదుర్గామల్లికార్జునరావు సభకు అధ్యక్షత వహించారు. బాలికలు దైవప్రార్థన చేశారు. కనకమ్మగారు చేసిన దేశసేవను శ్రీయుతులు టి. వీరాంజనేయులు, కాగంటి శరభయ్యగార్లు కొనియాడారు. కనకమ్మగారి ఆత్మశాంతికి ప్రార్థన చేశారు.

వేలం ప్రకటన

హకీంపేట ఏర్‌ఫీల్డ్‌లో చింతపండు తీయుట

హకీంపేట ఏర్‌ఫోర్స్ ప్రదేశములో గల చింతచెట్ల నుండి చింతపండు తీయుటకు హక్కులనిచ్చుటకు 8-10-1963 గురువారం ఉ॥ 10-30 గ॥ హకీంపేట ఏర్‌ఫోర్స్ స్టేషన్‌లో బహిరంగ వేలం వేయబడును.

గ్రూప్ క్యాప్టన్, కమాండింగ్

నెం. 1 టెక్ డబ్లు: ఏర్‌ఫోర్స్ స్టేషన్ హకీంపేట.

ఆఫ్రికా, ఆసియా దేశాలకు సోవియట్ సహాయం

చైనా ఆరోపణలు అసత్యాలని చాటుతున్న యథార్థాలు

మాస్కో, సెప్టెం 27

సోవియట్ దేశం ఆఫ్రికా, ఆసియా జాతులపట్ల వంచనాత్మకమయిన విధానాన్ని అనుసరిస్తున్నదనే చైనానాయకుల ఆరోపణను పురస్కరించుకొని, ఈ ఆరోపణ కేవలం నిరాధారమయినదనీ, చైనా నాయకులు పూర్తిగా వివేకాన్ని కోల్పోయి మాట్లాడుతున్నారు. ఎవరు మిత్రులో, యెవరు శత్రువో కనిపెట్టే విచక్షణకూడా ఆ నాయకులకు లేకపోతున్నది. తెలుపును నలుపుగా చూడటం ఆ నాయకులు పనిగా పెట్టుకున్నారు" అని సోవియట్ స్కయా రొస్సియా" అన్న పత్రిక విమర్శించింది.

ఇంకా ఆ పత్రిక ఇట్లా వ్రాసింది. చైనా నాయకుల మాటలను విన్నట్టయితే సోవియటు దేశం ఇస్తున్న సహాయానికీ, పెట్టుబడిదారీ దేశాలు యిస్తున్న సహాయానికీ "భేదం" లేదన్న దురభిప్రాయం కూడా ఏర్పడుతుంది. కానీ సోవియటుదేశం యిస్తున్న సహకారానికి "సామ్రాజ్యవాద లక్ష్యాలు" ఏమీలేవన్న అంశాన్ని యథార్థాలే నిరూపిస్తున్నాయి. ఆ పత్రిక ఇందుకు అనేక ఉదాహరణలనుకూడా ఇచ్చింది.

సింహళ ప్రభుత్వం, ఆ దేశంలోని విదేశీయ సంస్థలను జాతీయం చెయ్యటానికి నిర్ణయించుకున్నప్పుడు, ఆమె రికా, ఆ దేశానికి ఆర్థిక సహాయము ఇవ్వబోదని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. ఆటువంటి సంక్లిష్ట పరిస్థితిలో సోవియట్ దేశం కొత్తగా స్వాతంత్ర్యాన్ని పొందిన ఆ దేశాలకు సహాయపడటానికి ముందుకు వచ్చింది. "సోవియట్ దేశానికీ, మా దేశానికీ వున్న సంబంధాలు కేవలం స్నేహం, సమానత్వాల మీద ఆధారపడి ఉన్నాయి" అని అన్నారు సింహళ ప్రధానమంత్రిణి శ్రీమతి బండారు నాయకె.

ఒక్క సింహళదేశానికే కాదు, సోవియట్ దేశం ప్రపంచంలోని అనేక దేశాలకు అవి, తమ జాతీయ ఆర్థిక వ్యవస్థలను, రాజకీయ స్వాతంత్ర్యాన్ని సుప్రతిష్ఠితం చేసుకొనటానికి అనేక విధాల సహాయ పడుతున్నది. భారతదేశంలో నూనె గనులను కనిపెట్టటంలో సోవియట్ నిపుణులు సహాయపడ్డారు. ఆ దేశం ఈ సహకారముతో నూనె పారిశ్రామిక రంగాన్ని స్వతంత్రంగా నెలకొల్పు కొనగలిగింది. కొన్ని సోషలిస్టుదేశాలు కూడా ఈ కృషిలో భారతదేశానికి తోడ్పడ్డాయి. ఈ సహకారానికి రాజకీయ బంధాలు ఏవీలేవు.

ఇట్లాగే సోవియట్ దేశం ఐక్య అరబ్ రిపబ్లిక్, ఇరోపియా, ఆఫ్‌గనిస్తాన్, ఇండోనేషియా, బర్మా మొదలయిన దేశాలకు సహకారమిస్తున్నది. సోషలిస్టు దేశాలు, సోవియటుదేశమూ ఇతర దేశాలకు యిస్తున్న ఆర్థిక, సాంకేతిక సహకారానికీ, పెట్టుబడిదారీ దేశాలు యిచ్చే సహకారానికీ వున్న భేదాన్ని గుర్తించక పోవటం కేవలం కళ్ళుమూసుకొని గుడ్డిగా మాట్లాడటమే అవుతుందని ఆ పత్రిక ఖండించింది.

కోరుట్ల చేనేత సహకార సంఘ మహాసభ

కోరుట్ల, సెప్టెంబర్ 27

కరీంనగరం జిల్లాలోని కోరుట్ల చేనేత సహకార సంఘ వార్షిక మహాసభ తేది 29-9-63 ఆదివారంనాడు జరుప నిర్ణయించబడినది.

ఇట్టి మహాసభలో హైదరాబాదు కేంద్ర చేనేత సహకార సంఘ ఉపాధ్యక్షులు శ్రీ చిలువేరు మాణిక్యరావు శ్రీ చెన్నజ్ఞానోబాగారలు సందేశములనిస్తారు.

వరంగల్ జిల్లాలో ఉత్తమరేడియోగోష్ఠిగా ఎన్నికైన లేబర్ గ్రామానికి 24 వ తేదీన కలెక్టర్ బహుమతినిఅందజేశారు.

ఆలేరు సమితి ఉపాధ్యాయ సంఘము అధ్యక్షుని ఎన్నిక

ఆలేరు, సెప్టెం 27

శ్రీ కె. అనంతరెడ్డి అధ్యక్షుల ఉద్యోగస్థానం మార్పుయగుటచే వారి స్థానములోవచ్చిన శ్రీ టి. పి. చంద్రశేఖరు (ప్రధానోపాధ్యాయులు) ఆలేరుకు ఉపాధ్యాయులందరు ఏకగ్రీవముగా ఎన్నుకొనినవిదవ విరి ఆధ్వర్యమున కార్యవర్గ సమావేశము జరిగినది.

సభ్యుల పరిచయము అధ్యక్షుల తొలిపలుకులనంతరము కె. సత్యనారాయణ కార్యదర్శి రిపోర్టు ఆదాయ వ్యయములు చదివారు ప్రాథమిక పాఠశాలలోని సాధకబాధకాలు (14) అంశములుగల సంఘలేఖ మాజీ బి. డి. ఒ శ్రీ సి. కె. ఆస్థాన్ (ఆలేరు) కి సమర్పించగా ఇందులో (8) అంశములపై అనుకూలతీర్పు ఇచ్చినందులకు కృతజ్ఞత తెలిపిరి. ఉపాధ్యాయుల ఉద్యోగస్థానంమార్పు చేయుచున్న శ్రీ ఎ. పున్నారెడ్డి పంచాయతిసమితిఅధ్యక్షులు ఆలేరుకి కృతజ్ఞతలు నుడివిరి.

కాని సమాజములో ఉపాధ్యాయుని పాత్ర తెలిసియుండియు విద్యార్థాయి అభివృద్ధి పరచుటకుగాను ఉపాధ్యాయునికి విద్యార్థికిమధ్య సన్నిహిత సంబంధము పెరిగిపొందునట్లు మరియు గ్రామములో ప్రజలమన్ననలు పొంది పాఠశాలస్థాయి అభివృద్ధి చేయు శిక్షణ యిచ్చుటకుబదులు సర్వీస్‌గల కొందరి ఉపాధ్యాయులపై అతిస్వల్పవిషయములను కొండంతగా చేసి శిక్షణయిచ్చుచు నిరుత్సాహపరుచుచున్న శ్రీ ఇ. ఒ. ఇ ఆలేరు వైఖరి పట్ల మరియు మెట్రికు ప్యాసైన 6 గురు ఉపాధ్యాయులు ఒక సం॥ నుండి పనిచేయువారిలో ఒక్కరికిమాత్రమే వేతనము 81 రూ॥ ఇచ్చుచు మిగతా 5 గురు ఉపాధ్యాయులకు 65-/ వేతనము ఇచ్చుచున్నందుకు విచారము వెలిబుచ్చిరి.

అధ్యక్షుల తుది సందేశమనంతరము కార్యదర్శి కృతజ్ఞతతో సమావేశము ముగిసెను.

భువనగిరి హైయర్ సెకండరీ స్కూలు "స్వయం పాలకదినం"

(గోలకొండ పత్రిక విలేఖరి)

భువనగిరి, సెప్టెంబరు 27

హైయర్ సెకండరీస్కూలు భువనగిరిలో స్వయం పాలక దినము విద్యార్థులు జరుపుకొనిరి. 25 తేదీన జరిగిన కార్యక్రమములో విద్యార్థి సంఘ అధ్యక్షులు, బి. లక్ష్మయ్య ప్రధానోపాధ్యాయులుగాను, తక్కిన విద్యార్థులు ఆయాతరగతుల ఉపాధ్యాయులుగాను శ్రీ మధుసూదన్ మరియు తక్కినవారు బంట్రోతులుగాను పని చేశారు. తమపాఠశాలను తామేనడుపుకొనుటలో విద్యార్థినీ విద్యార్థులు చూపిన ఉత్సాహమును చాక చక్యమును భువనగిరి ప్రభుత్వ న్యాయశాఖ అధిపతి శ్రీ ఆగారెడ్డి, జాతీయ హాట్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి గోలకొండ పత్రిక విలేఖరి పాఠశాల ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు పరిశీలించిరి. విద్యార్థులు ఉత్తమ ఉపాధ్యాయులుగా తమశక్తిని సామర్థ్యములతో బోధించుచున్నందున ఈవిద్యార్థులు సమాజములో సముచిత స్థానాన్ని పొందే అవకాశములు ఉండి ఉన్నవి అన్నారు. విద్యార్థినీ విద్యార్థులకు యోగ్యతాపత్రాలు ఇచ్చుటకై పాఠశాల ఉపాధ్యాయులు సమావేశమై తీర్మానించిరి. ఉన్నత తరగతులకు బోధించుటలో ఉత్తములుగా కొందరి విద్యార్థులను మాధ్యమిక తరగతుల ఉత్తమ ఉపాధ్యాయులుగా బోధకులలో నిర్ణయించబడిరి. ఈ ఉత్సాహములో జరిగిన సమావేశమునకు తదితర గ్రామ పెద్దలు అందు ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాఠశాల అభివృద్ధికి గురుశిష్యుల మధ్య ఉండవలసిన సంబంధమును గూర్చి చర్చించిరి.

జాతీయ గీతాలాపనతో కార్యక్రమము తేనేటి విందుతో విద్యార్థి సంఘ కార్యదర్శి వందన సమర్పణతో సమాప్తమైనది.

మశూచి నిర్మూలన వారోత్సవం

విజయవంతం చేయడమే ప్రజల కర్తవ్యం

న్యూఢిల్లీ, సెప్టెం 27

మశూచి వ్యాధి క్రిములు శరీరములో ప్రవేశించిన 12,13 దినాల తర్వాత వ్యాధి బయట పడుతుంది. రోగిలో దాని లక్షణాలు కన్పించినప్పటినుంచి ఇది ఆరోగి నుంచి ఇతరులకు సోకే ప్రమాదం ఉన్నది మశూచి పొక్కులు కన్పించడానికి కొద్ది రోజుల ముందు రోగికి చలి, విపరీతముగా జ్వరం, ఒళ్ళంతా నొప్పులు, కొన్ని సందర్భాలలో ఆమిత వికారము వస్తాయి.

ఈ విషయాలు కేంద్ర ఆరోగ్య విద్యా వ్యవహారాల కార్యాలయం మశూచి నివారణకు సంబంధించినవివిధ విషయాలు ప్రజలందరికీ తెలియచేసే నిమిత్తం ప్రచురించిన ఫోల్డర్లలో తెలియ చేయబడినాయి. వీటిని మశూచి నిర్మూలనోద్యమ సప్తాహం సందర్భగా ప్రచురించిచం జరిగింది. వీటితోపాటు పట్టణాలలోనూ, పల్లెలలోనూ ఉచితంగా పంచేందుకుగాను ఈ కార్యాలయము వారు అన్ని భారతీయ భాషలలోనూ ఫోల్డర్లు, పోస్టర్లు కరపత్రాలు ప్రచురించారు.

మశూచి వ్యాధి రాకుండా నివారించేందుకు పూర్తిగా టీకాలున్నదనీ ఈ వ్యాధిని పూర్తిగా నిర్మూలించ వచ్చునని ప్రజలకు తెలియ చెయ్యడం, టీకాలు వేయించుకోడంద్వారా తన్నుతాను రక్షించుకొని, తత్ఫలితంగా ఇతరులకు ఈ వ్యాధి నుండి రక్షణ కల్పించడం తమ విధ్యుక్త ధర్మంగా-సంఘ ధర్మంగా ప్రతివ్యక్తీ భావించేలా చెయ్యడం ఈ కృషి యొక్క లక్ష్యం.

అభ్యుదయ యువక సమితి

హైదరాబాదు, సెప్టెం 27

అడ్డిక్ మెట్టులో మహాత్మాగాంధీ గ్రంథాలయ ఆవరణలో ఈనెల 24వ తేదీన సాయంత్రము జరిగిన కార్యకర్తల సమావేశానికి సభ్యులు పురపెద్దలు హాజరయినారు. గ్రంథాలయ మాజీ అధ్యక్షుడయిన బి. ఎస్. కృష్ణా అధ్యక్షత వహించిరి. గాంధీజయంతి ఉత్సవము మరియు గ్రంథాలయవార్షికోత్సవము జరుపుటకు నిశ్చయించిరి. ఉత్సవ కార్యక్రమములో శ్రీ జి. ఎల్లంగారు రచించిన "పెండ్లి సంబంధం" అను సాంఘిక నాటిక మరియు సాంస్కృతిక కార్యక్రమములో బి. యాదగిరి, సి హెచ్. రాంచందర్, జి సత్యనారాయణ, ఎ. జయరాం, జి. వై. తృప్తులచే ఒగ్గుకథ నిర్వహించబడెను. తర్వాత డి. అంగదకుమార్ చే వందనసమర్పణతో సభ ముగిసినది.

రేణికుంటలో గ్రామసహాయక శిబిరం

వరంగల్, సెప్టెం 27

నుస్తులాపూర్ బ్లాక్‌లోని రేణికుంట గ్రామంలో గ్రామ సహాయక శిక్షణ శిబిరానికి అధ్యక్షుడు శ్రీ కె. సుధాకర్ రావు ప్రారంభోత్సవం చేశారు. పరిసర గ్రామాలకు చెందిన 50 మందికి ఆధునిక వ్యవసాయ పద్ధతుల్లో శిక్షణ ఇవ్వబడినది. 50 మందిలో ఆరుగురు స్త్రీలుకూడా ఉన్నారు.

కరీంనగర్ పంచాయతీ సమితి మాజీ అధ్యక్షుడు శ్రీ పి.వి.రమణరెడ్డి ప్రారంభోపన్యాసం చేశారు. సమితి ప్రెసిడెంటు శ్రీముకుందారెడ్డి కూడా మాట్లాడారు.

కొందుర్గు ఉన్ని పారిశ్రామిక సహకార సంఘం మహాసభ

షాద్‌నగర్, సెప్టెం 27

శ్రీరంగయ్య (ఉపా.స.సం. షాద్‌నగర్) చే ఉదయం పతాకారోహణం జరిగెను. మధ్యాహ్నం శ్రీ పి. పెంటయ్య [సంఘ అధ్యక్షుల] అధ్యక్షతలో శ్రీయుత విష్ణు పండిత్ పంచాయతీ అధ్యక్షులు కొందుర్గు వారిచే సభ ప్రారంభించబడెను. తర్వాత రఘోత్తమరావు పంచాయతీ కార్యదర్శి కొందుర్గు యం. కిష్టయ్య మేనేజరు షాబాదు ఉన్ని సంఘం మరియు కిష్టయ్యస్థానిక హెడ్‌మాస్టరు మొదలగువారు సహకార విషయములను గురించి కొన్ని ముఖ్యఉద్దేశములను తెలిపిరి. విదవ కార్యదర్శి 1962-63 సంవత్సర నివేదికను చదివి వినిపించి ఆమోదమును పొందిరి. మరియు నూతన 1963-64 సంవత్సరమునకు ఈక్రింది కార్యవర్గ సభ్యులు ఎన్నుకొనబడిరి:-

పి. పెంటయ్యఅధ్యక్షులు, శాంద్ర పెంటయ్య ఉపాధ్యక్షులు, యం. అగయ్య కోశాధిపతి, డి. బుగ్గప్ప కార్యదర్శి. మెంబర్లు: కాళయల్లయ్య, గదలూరి నర్సయ్య, బోడ సాయన్న, సంఘము భీమయ్య, మావురిగారి రామయ్య. బంగారి బాలయ్య, దయ్యాల వెంకయ్య.

భారతీయ గని పారిశ్రామికోపకరణములు

నిర్మాణానికి సోవియట్ డిజైనులు

చెల్యాబిన్‌స్క్, సెప్టెం 27

గని పరిశ్రమలకు ఉపకరించే యంత్రాలు కెవియమ్-3, యువి-3 లకు కోపెయస్కీ ఇంజనీరింగ్ పరిశ్రమకు చెందిన సోవియట్ నిపుణులు డిజైన్‌లను సిద్ధపరిచారు. బొగ్గుగని పరిశ్రమకు కావలసిన యంత్రాలను ఉత్పత్తి చేసే, భారతదేశపు దుర్గాపూర్ పరిశ్రమలో త్వరలో ఈ యంత్రాలనిర్మాణం మొదలవుతుంది.

భారతదేశపు ఈ ఆర్డరును, సోవియట్ రూపకల్పనా వేత్తలు నిర్ణీత కాలానికి మూడునెలలు ముందుగానే పరిపూర్తిచేశారు. ఈ యంత్ర నిర్మాణ సంబంధమైన సాంకేతిక పత్రాలను రష్యన్, ఇంగ్లీషు భాషలలో సిద్ధపరచటం జరిగింది.

దసరా, దీపావళి పోస్టల్ సెలవులు

న్యూఢిల్లీ, సెప్టెం 27

దేశంలోని వివిధ తపాలా మండలాలలోని తంతి, తపాలా కార్యాలయాలు, దసరా, దీపావళి పండుగలకుగాను రాష్ట్రప్రభుత్వాలు సెలవులుగా ప్రకటించిన రోజులనే తమకుకూడా ఆ పండుగలకు సెలవు దినాలుగా పాటించాలని తంతి, తపాలాశాఖ డైరెక్టర్ కార్యాలయం వారు నిశ్చయించారు.

తహమీనాబాయి ఫైనల్ మ్యాచ్

హైద్రాబాద్, సెప్టెం 27

ఫమీనాబాయి ధగేకోకో ఛాంపియన్‌షిప్ ఫయినల్ మ్యాచ్ అక్టోబరు 4వ తేదీ సాయంత్రము 5 గంటలకు వివేకవర్ధనీ బాలికోన్నత పాఠశాలలో జరుగుతుంది. విద్యాశాఖామంత్రి శ్రీ పి.వి.జి. రాజు అధ్యక్షత వహించి బహుమతి ప్రదానం చేస్తారు. బాలికలకు ప్రవేశ రుసుమేమీ లేదు.

మధురైకు రాష్ట్రపతి రాక

మధురై, సెప్టెంబర్ 27

రాష్ట్రపతి డా॥ఎస్. రాధాకృష్ణన్ ఒకరోజు మకాంకై ఇక్కడికి వచ్చారు.

రాష్ట్రపతి వెంట మద్రాసుకు కానున్న ముఖ్యమంత్రి ఎం. భక్తవత్సలం గూడా ఇక్కడికి వచ్చారు.

రాధాకృష్ణన్ విమానమునుండి దిగగానే మద్రాసు ముఖ్యమంత్రి కె. కామరాజ్ స్వాగతంచెప్పిపుష్పమాలాలంకృతం చేశారు.

నల్లగొండ తాలూకాలోని హాలియా నదిపై ప్రాజెక్టునిర్మించాలి

శాసన పరిషత్తు సభ్యుడు శ్రీ శంకర్ రావు విజ్ఞప్తి

నల్లగొండ, సెప్టెం 27

నీటి పారుదల పథకాల కొరత మూలాన నల్లగొండ తాలూకాలోని భూములు బీడు పారుతున్నయనీ శాసన పరిషత్తు సభ్యుడు శ్రీ సి. హెచ్. శంకరు రావు విద్యుచ్ఛక్తి నీటి పారుదల శాఖా మంత్రికి సమర్పించిన మెమొరండంలో తెలిపారు.

అందుకొరకు, యడవల్లి గ్రామం సమీపానగల హాలియా నదిపై ఒక ప్రాజెక్టు నిర్మించాలనీ, దాని నిర్మాణం వల్ల 50 గ్రామాలకు నీరు పారగలదనీ, పదివేల ఎకరాల భూమి సేద్యానికి అనుకూలమవుతుందని ఆయన విజ్ఞప్తి చేశారు.

మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టుసర్వే డివిజన్ వారు ఈ ప్రాజెక్టును సర్వే చేశారనీ, ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మించాలనీ సూచించారని ఆయన పేర్కొన్నారు.

మూడుచోట్ల గ్రంథాలయసాపన

1963-64లో నాగార్జున సాగరు ప్రాజెక్టు; పలూజూరునగరు, దేవరకొండలో ఒక్కొక్క శాఖాంచి లైబ్రరీ ప్రారంభించాలనీ సంకల్పించబడిందని నల్లగొండ లోకల్ లైబ్రరీ అథారిటీ కార్యదర్శి శ్రీ బాలకృష్ణారెడ్డి తెలిపారు.

నల్లగొండ జిల్లాలో లైబ్రరీ సర్వీసును విస్తృతం చేయడానికి ఈ సంవత్సరం రు. 57,100 ఖర్చుచేయబడుతాయని అన్నారు.

వడ్రంగి, కమ్మరి వృత్తిలో శిక్షణ

కమ్మరి, వడ్రంగి వృత్తులలో శిక్షణ గరిపే నిమిత్తం నల్లగొండలో పారిశ్రామిక శిక్షణ సంస్థను రాష్ట్ర ప్రభుత్వము ప్రారంభించిందనీ ఆ సంస్థ ప్రిన్సిపాల్ శ్రీ వి. కృష్ణమిత్ర తెలిపారు. రెండేళ్ళ పాటు శిక్షణ ఇస్తారు. అభ్యర్థుల వయస్సు 16 ఏళ్ళకు పైన ఉండాలి, 25 ఏళ్లుమించరాదు. దరఖాస్తు ఫారాలు, తదితర వివరాలు ఈసంస్థ ప్రిన్సిపాల్ నుండి పొందవచ్చును.

తురుపుగూడాలో కమ్యూనిటీ హాలు

జిల్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ అనంతరావు దశరథ్ అలేరు పంచాయతీ సమితిలోని తురుపుగూడాలో నిర్మితమైన కమ్యూనిటీ హాలుకు ప్రారంభోత్సవం చేశారు. దాదాపు మూడు వేల రూపాయల విలువ చేసే గ్రామీణుల శ్రమదానం వల్ల ఈ హాలు నిర్మితమైనది.

రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు ఋణం క్రింద నల్లగొండ జిల్లాలో ఐదు లక్షల రూపాయలు సేకరించడానికి సంకల్పించబడందనీ జిల్లా కలెక్టరు శ్రీ కె. బి. లాల్ తెలిపారు.

నూతన ప్రకటనలు

మెసర్స్ కల్యాణసూర్యనారాయణ ఉస్మాన్‌గంజ్ అండ్ కమీషన్ ఏజంటు నెం. 41412 (42262) హైదరాబాద్, సెప్టెం 27

(క్వింటల్ ధరలు)

(క్వింటల్ అంటే 100 కిలోగ్రాములు)	
పాలాకులుబియ్యం	56-00 60-00
కుజ్జులు	59-00 63-00
19 నెంబర్లు	54-00 58-00
దొడ్డుబియ్యం	52-00 55-00
ఐసంగి	52-00 56-00
నానకరాములు	57-00 60-00
బంగారు తీగెలు	
గొట్టెబియ్యం	49-00 52-00
24 నెంబర్లు	
ఎస్.కె.కె. బియ్యం	66-00 68 00
కొత్తసాంబర్లు	65-00 75-00
పాతసాంబర్లు	68-00 78-00
కుసుమబియ్యం	60-00 61-00
పచ్చజొన్నలు	33-00 35 00
చప్టిజొన్నలు	30-00 36-00
తెల్లజొన్నలు	40-00 44-00
పసుపు	140-00 151-00
కందులుపెద్దవి	68-00 72-00
కందులుచిన్నవి	58-00 65-00
మినుములు	55-00 60-00
సెనగలు	49-00 51-00
పెసలు	34-00 44-00
ఉలవలు	29-00 30-00
బెల్లం	108-00 120-00
మిరపకాయలు	180-00 255-00
చింతపండు	40-00 60-00
ఉల్లిగడ్డ	20-00 29-00
యెల్లిగడ్డ	60-00 85-00
తెల్లనువ్వులు	80 00 100-00
ఆముదాలు	58-00 60-00
ధనియాలు	60-00 65-00
కుసుములు	44-00 49-00
ఇలాచిపప్పు. పెద్దది	112-00 116-00
ఇలాచిపప్పు. సం॥15	85-00 88-00
బన్సీగోధుమలు	51-00 64-00
శర్బతిగో	50-00 56-00
కందిపప్పు పెద్దది	90-00 94-00
కందిపప్పు చిన్నది	85-00 89-00
సెనగపప్పు	56-00 62-00
మినుపపప్పు	85-00 88-00
పెసరపప్పు	55-00 60-00
పల్కు నూనె 10కిలో	19-25 19-91
కల్నిపిండి	25-50 25-75
పత్తిగింజలు	

ఒరిస్సాలో క్రొత్త మంత్రివర్గం

భువనేశ్వర్, సెప్టెం.27

ఒరిస్సా కాంగ్రెసు అసెంబ్లీపరు పార్టీ నాయకుడు బీజేన్ పట్నాయక్ క్రొత్త మంత్రి వర్గాన్ని ఏర్పరచవలసినదిగా ఒరిస్సా గవర్నరు ఆహ్వానించారు.

పదిరోజుల్ మిత్రవర్గం అక్టోబరు 2వ తేదీగలు ప్రమాణ స్వీకారాన్ని చేయగలరు.

బొంబాయిలో జాతీయ రంగ పోటీలు

ఆంధ్రప్రదేశ్‌నుండి వెళ్ళేటి జట్టు

హైదరాబాద్, సెప్టెం 27

బొంబాయిలో అక్టోబర్ 9 నుండి 14 వరకు జరిగే జాతీయ ఈతపోటీలలో హైద్రాబాదు టీముకు ఎరియర్ ఎం. ఎ. ఇక్బాల్ నాయకత్వము వహిస్తారు. ఈ టీములోఉండే మిగతా సభ్యులు అశోక్‌కుమార్ సంజాన్‌ఖాన్, ఎం. సుల్తాన్, షాకత్ అహ్మదు, జానియర్లు:- ఎస్. బాబర్, ముస్తఫా అలిమిర్జా. ఈ టీమ్ మేనేజరుగారు కోచ్‌గారు ఎస్. ఎమ్. ఖిలానీ వెళ్లుతారు.

రాష్ట్రీయ ఎన్.టి.యు.సి. ఎన్నికల నిర్వహణకు ఎ- పి-శర్మనియామకం

హైదరాబాదు, సెప్టెం 27

అక్టోబరు నెలలో జరుగనున్న ఆంధ్రప్రదేశ్ ఐ. ఎన్. టి. యు. సి. ఎన్నికలు జరిపించేందుకు పరిశీలకునిగా శ్రీ ఎ. పి. శర్మను ఐ. ఎన్. టి. యు. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ వాసవదా నియమించారు.

ఎన్నికలు ఏతేదీలో జరిగేదీ శ్రీ శర్మ నిర్ణయిస్తారనీ, అనంతరం ఆంధ్రప్రదేశ్ శాఖకు తెలియ చేయబడనున్నట్లు తెలుస్తున్నది.

దీపక్; హైదరాబాద్
అంజలి; సికిందరాబాద్

మతిభ్రమించిన ఒక చిత్రకారునికి మనసిచ్చెను. ఆటపాటలతో ఆతణ్ణి ఆనందపరచేను. అతడికి పూర్వస్మృతి రప్పించేను. గాని అతడు సుస్థిరంచలేక పోయాడు. ఏమనేం నా జీవితంలో యీ ఒక్క పని చేయగలిగాను.

రాధ.

ఈ యువతి గాథను "పునర్జన్మ" సినిమాలో చూడండి.

(ప్రసాద్ ఆర్ట్ పిక్చర్సు)

పునర్జన్మ

[illegible]

ఆటలు: 2-30, 6-00, 9-30

క్రిక్కిరిసిన ప్రేక్షకులతో నడుస్తున్నది

ప్రతిపాట - ప్రతిసన్నివేశం ప్రేక్షకుల తన్మయులజేయు ఉత్తమ చిత్రం.

రవీంద్ర ఆర్ట్ ప్రొడక్షన్స్

అక్రమాధికారం

నటీనటులు: యన్. టి. రామారావు, కృష్ణకుమారి, రేలంగి, గిరిజ, గుమ్మడి, రమణారెడ్డి, ఋష్యేంద్రమణి, సూర్యకాంతం, నాగయ్య, మిక్కిలినేని. గెస్ట్ ఆర్టిస్టు: కె. వి. యస్. శర్మ.

దర్శకత్వం: వి. మధుసూదనరావు.

నిర్మాతలు: డి. వెంకటపతిరెడ్డి, చిమ్మారెడ్డి కృష్ణమూర్తి.

సాగర్ ప్యారడైజ్ లక్ష్మీ మోహన్

హైదరాబాద్ సికింద్రాబాద్ వరంగల్ నిజామాబాద్

ప్రతిరోజు 4 ఆటలు: ఉ॥ 11-0, 2-30, 6-00, 9-30

—వాణీ రిలీజ్

ప్రపంచ ఖ్యాతి గాంచిన మా

* సుర్ మాలు *

ఉపయోగించి మీఅమూల్యమైన నేత్రములనురక్షించుకోండి

గ్రామ్స్: "బుధిసుర్మ" బొంబాయి-9 ఫోన్: 331566

బుధిమాయ్‌చే స్థాపిత.

వంద సంవత్సరముల పురాతన సంస్థ.

రిజిష్టర్డ్ ట్రేడ్‌మార్కు

ఇండియాలోను విదేశములలో అఖండ ఖ్యాతినార్జించిన సుర్మాలు

దాతుమంజి పదంశి సుర్మావాలాచే తయారు చేయబడును.

మేలురకపు సుర్మాలు ప్రసిద్ధమైన ముత్యములచే తయారు చేయబడి మీ నేత్ర దృష్టిని పటిష్ఠం చేయును.

వివరములకు సంప్రదించండి:

దాతుమంజి పదంశి సుర్మావాలా

పాంగల్లీ డోంగ్రి. 78 శామ్యుల్ వీధి బొంబాయి-9.

* ధరల జాబితాను ఉచితంగా పొందండి *

"ఉత్తర ప్రత్యుత్తరములు ఇంగ్లీషు, హిందీ, ఉర్దూలలో"

Edited Printed published by N Narotham Reddy M. A. for the Golkonda publicalons d at Golkonda printning press Hyderabad A. p